

## రాష్ట్ర వ్యాప్తంగా 44లక్షల ఎకరాల్లో పత్తి సాగు

ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధరకే పత్తి కొనుగోలు చేయాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సిసిఐ కేంద్రంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 22, అక్టోబర్ 2024 16 పేజీలు



# వామ్మో.. తోగ్గూడెం క్వారీలా..

15వ పేజీలో...

- క్వారీల పరిశీలనకు వెళ్లాలంటే భయపడుతున్న మైనింగ్ అధికారులు...
- క్వారీలో బ్లాస్టింగ్‌కు అనుమతుల్లేవ్...
- పవర్‌కట్ చేయమని లెటర్ పెట్టినా విద్యుత్‌శాఖ పట్టించుకోవడం లేదు
- తోగ్గూడెం మైనింగ్ మాఫియా వెనుక అదృశ్య శక్తులెవరు.?
- ఛత్తీస్‌గఢ్ జైలులో ఏడాది పాటు జైలులో క్వారీ సిబ్బంది..?



# మేం వెళ్లలేం..

## పోలీసులు వెంట ఉంటే ధైర్యంగా వెళ్లి వస్తాం..

పాల్వంచ, అక్టోబర్ 21 – ప్రభాతవార్త:

"తోగ్గూడెం మైనింగ్ మాఫియా కొంత పుంతలు తొక్కుతున్నట్లుగా పలు విషయాలను బట్టి అర్థమవుతోంది... నిన్న మొన్నటి వరకు అక్రమంగా, అనధికారికంగా తవ్వుకొని సొమ్ము చేసుకుంటున్న క్వారీల నిర్వాహకులు ఇప్పుడు కొత్తగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు కూడా తెలుస్తోంది. క్వారీల పరిశీలనకు ఒంటరికి వెళ్లాలంటే అధికారులు భయపడుతున్నట్లు తెలుస్తోంది.

అసలే క్వారీల ప్రాంతం కాస్త అటు ఇటు అయినా ఇక క్షేమంగా వస్తామన్న గ్యారెంటీ కూడా లేదు... అంటూ అధికారులు భయపడుతున్నట్లు స్పష్టమవుతోంది. ఏంటి.. తోగ్గూడెం క్వారీలకు వెళ్లాలా... అక్కడికి వెళ్లి పరిశీలన చేయాలి... అక్కడ క్వారీల నిర్వాహకులకు సూచనలు చేయాలా... అసలు తోగ్గూడెం క్వారీలకు వెళ్లమని చెప్పడం ఏంటి.. వామ్మో.. తోగ్గూడెం క్వారీలకు మేం వెళ్లమని.. తమతో పాటు పోలీసులు ఉంటే వెళ్లి రావొచ్చని మైనింగ్ అధికారులు పలు సందర్భాల్లో చెప్పినట్లు తెలుస్తోంది." తోగ్గూడెం మైనింగ్ మాఫియా ఎంతకైనా తెగిస్తుందంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. అదే మాట ఇప్పుడు మైనింగ్ అధికారులు, సిబ్బంది నోట కూడా రానేవచ్చిందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. తమకు అడ్డొస్తే ఎవరినైనా




2వ పేజీలో...

# దొంతికుంట సమీపంలో..

# అనుమతులు నిషేధం

- ఆ ప్రముఖుని భవనానికి విద్యుత్‌మీటర్ నిరాకరణ
- చెరువుకి ఆనుకుని ఉన్న మూడు సర్వేనెంబర్లు
- వీటిపై సమగ్ర సర్వే జరిపాకే ఓ నిర్ణయం
- బఫర్‌జోన్ భవనాలపై నివేదిక కోరిన కలెక్టర్
- కోర్టు కేసులుంటే ఎల్ఆర్ఎస్ తిరస్కరణ
- భద్రాచలం ప్రధాన రహదారిలో కూలిన ధరలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఎప్పుడో కెసిఆర్ టైంలో "ఎల్ఆర్ఎస్" కోసం పెట్టిన దరఖాస్తులపై ఇప్పుడు క్షేత్రపరిశీలన జరుగుతున్నది. అశ్వారావుపేట మేజర్ పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి కోటమర్తి శ్రీరామమూర్తి నేతృత్వంలో సిబ్బంది కొద్దిరోజులుగా వీటిపై కసరత్తు చేస్తున్నారు. 2020 సంవత్సరం ఆగష్టు-31-అక్టోబర్31 తేదీల మధ్యన అశ్వారావుపేట పంచాయతీ పరిధిలో 1622, అలానే పేరాయగూడెంలో 696 మంది ఇందుకోసం విజ్ఞప్తులు పెట్టుకున్నారు. దొంగ సర్వేనెంబర్లతో కూడిన రిజిస్ట్రేషన్లు, లేదా మరే ఇతర లొసుగులున్నా శ్రీరామమూర్తి నిశితంగా గమనిస్తున్నారు. ఈవిషయంలో ఆయన చాలా నిబద్ధతతో కనిపిస్తున్నారు. ఓ పక్కన ఇదిలా సాగుతుంటే మరో పక్కన దొంతికుంట పరిసరాల్లోని ఖరీదైన ప్లాట్ల వ్యవహారపు నిగ్గు తేలిపోయింది. ఈ చెరువుకు ఆనుకుని ఉన్న మూడు ప్రధాన పట్టానెంబర్లలో ప్రస్తుతానికి ఏవిధమైన భవన నిర్మాణ అనుమతులు ఇవ్వరాదని జిల్లాకలెక్టర్ కార్యదర్శుల సమావేశంలో స్పష్టం చేసినట్లు, పంచాయతీ



# ఛత్తీస్‌గఢ్‌లో..

# ఎదురు కాల్పులు

## ఐదుగురు మావోయిస్టులు మృతి

- -పోలీసులకు గాయాలు
- -మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఘటన

చర్ల ప్రభాతవార్త:

మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సరిహద్దు చత్తీస్‌గఢ్ ప్రాంతంలోని నారాయణపూర్ జిల్లా కోపర్షి బుమ్రాగఢ్ అటవి ప్రాంతంలో బద్రతా బలగాలకు మావోయిస్టులకీ భీమర ఎదురుకాల్పులు రిగాయి. కోప్రి భామ్రాగడ్ డివిజన్ అటవీ ప్రాంతంలో

2వ పేజీలో...

## శాంతియుత సమాజమే..



# పోలీసుల లక్ష్యం

కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు

2వ పేజీలో...

# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:**




శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం అని, పటిష్టమైన శాంతిభద్రతలోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో పరేడ్ కమాండర్ లాల్‌బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌరవ వందనం చేశారు. వారి ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులతో పోరాడి చనిపోయిన పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతీ సందర్భంలోనూ పోలీసులు వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తుందని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్ష సేవలందించడంలో ఎల్లప్పుడు పోలీస్ శాఖ ముందుంటుందని అన్నారు., శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ... ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని, ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి ప్రజల కోసం శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులతో పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి ఆనుభూతి, గౌరవం చూపాఇంచడం మనందరి బాధ్యత అని అన్నారు.

ప్రతీ ఏడాది అక్టోబర్ 21న పుఓలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి న రపతీ ఒక్కరికీ చేరుతుందని అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం అన్నారు. పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుంచి సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడు కార్యదీక్షతో సేవాబావంతో పనిచేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సాయి మనోహర్, డీఎస్పీలు చంద్రభాను, రెహమాన్, మల్లయ్య స్వామి, రవీందర్‌రెడ్డి, సతీష్ కుమార్, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, పోలీసు కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.,

# సమాజంలో పోలీసు వ్యవస్థ చాలా కీలకం

**క్రైం ఖమ్మం అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

సమాజంలో పోలీసు వ్యవస్థ చాలా కీలకమని, ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకితం చేసిన అమర వీరులకు జయహో పోలీస్ జయ జయహో పోలీస్ స్ఫూర్తితో జిల్లా పోలీస్ యంత్రాంగం ఘన నివాళులర్పించింది. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిటీ ఆర్మ్‌డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేరెడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పేరేడ్ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం పోలీస్ అధికారులు సిబ్బంది అమరవీరుల కుటుంబాలకు పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పరేడ్ గార్డు ఆఫ్ ఆనర్ నిర్వహించారు. అనంతరం పోలీస్ ఆయుధాలు కిందకుదింపి వందనం చేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ శాంతి సమాజ స్థాపన కోసం అమరులైన పోలీసుల త్యాగాల ఫలితంగానే దేశ ప్రగతికి బాటలు వేసిందన్నారు. పోలీస్ అమరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జిల్లాలో అధికార యంత్రాంగం ప్రశాంతంగా విధులు నిర్వహిస్తున్నారంటే ఆనాటి పోలీస్ త్యాగాల ఫలితమే అన్నారు. ప్రభుత్వాలు తీసుకువస్తున్న చట్టాలను నిష్పక్షపాతంగా అమలు చేయటంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేమని పునరుద్ఘాటించారు. ప్రజాస్వామ్య దేశానికి పోలీస్ వ్యవస్థ చాలా ముఖ్యమని యువ పోలీసులు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని పిలుపు నిచ్చారు. అమరవీరుల కుటుంబాలతో కలెక్టర్ ముఖాముఖి చర్చించి ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ సమాజం కోసం భవిష్యత్తు తరాలు ప్రజారక్షణ కొరకు పోలీసులు అహర్నిశలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. శాంతి భద్రతల కట్టడిలో నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు వీరోచిత సాహస చర్యలను చూస్తున్నామని వారందరూ తమ కుటుంబాన్ని వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకితం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల కుటుంబాలు మహిళలు సైతం స్మృతి వనం వద్ద పూలు చల్లి అమరులైన వారిని గుర్తుతెచ్చుకొని కన్నీళ్లు పెట్టుకున్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 25,26,27,28 తేదీల్లో సైకిల్ ర్యాలీ, రక్తదాన శిబిరం, వ్యాసరచన పోటీలు, చివరి రోజు విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు, 29వ తేదీన ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ జరుగుతుందని వివరించారు. ఈ ఏడాది విధి నిర్వహణలో దేశ వ్యాప్తంగా అసువులు బాసిన 214 మంది అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్‌కుమార్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు ప్రసాద్‌రావు, నరేష్‌కుమార్, విజయ్‌బాబు, ఏసీపీలు వెంకటేష్, రమణమూర్తి, తిరపతిరెడ్డి, రెహమాన్, రఘు, సాంబరాజు, రవి, మల్లయ్య, నర్సయ్య, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, అప్పల్నాయుడు, సీఐలు ఉదయ్‌కుమార్, బాలకృష్ణ, రమేష్, భానుప్రకాష్, సాగర్, రాజు, తిరుపతి, కిరణ్‌కుమార్, మురళి, రాజిరెడ్డి, రామకృష్ణ, సతీష్, మోహన్‌బాబు, సాంబశివరావు, హనూక్, స్వామి పాల్గొన్నారు.

# దొంతికుంట సమీపంలో అనుమతులు నిషేధం

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహణాధికారులు ఆమేరకు నడుచుకుంటున్నట్లు తెలుస్తున్నది. సంబంధిత శాఖల సంయుక్త సర్వే తరువాత ఎఫ్‌టిఎల్-బఫర్‌జోన్ల నిర్ధారణ పూర్తయినప్పుడు మాత్రమే తదుపరి నిర్ణయాలు వెలువరించాలని కలెక్టర్ ఖచ్చితంగా చెబుతూ ఇప్పటికే బఫర్‌జోన్‌లో ఏవైనా నిర్మాణాలు జరిగిఉంటే సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. ఇదే సమయంలో దొంతికుంట విస్తీర్ణం విషయంలో సంయయాలు అవసరంలేదని, ట్యాంకుకు వాస్తవ భూకేటాయింపు 23ఎకరాల39 కుంటలు అయినప్పటికీ, కట్ట-బ్యాక్‌వాటర్ స్టాగ్నేషన్ అవసరాలు అన్నింటితో కలిపి 29ఎకరాల14 కుంటలుగా ఉంటుందని అధికారికంగా ధృవీకరించిన నేపథ్యంలో ఏదైతే చెరువుకు సరిహద్దుగా ఉన్న పట్టాభూముల్లో బఫర్‌జోన్ పోనూ..తత్తిమాదంతా నిర్మాణాలకేం అభ్యంతరం ఉండదంటూ సాగుతున్న వాదనలు పటాపంచలైపోయినట్లే. కాబట్టి చెరువుకు ఆనుకుని ఉన్న భూముల్లో ఏదేని నిర్మాణాలకు ఇప్పట్లో అవకావమే ఉండదు. ఇదే క్రమంలో "హైడ్రా కల్లోలానికంటే ముందర" ఈ ప్రాంతంలో భవన నిర్మాణానికి అనుమతి తీసుకున్న ఓ ప్రముఖుడి విద్యుత్‌మీటర్ దరఖాస్తుని కూడా పంచాయతీ తిరస్కరించడం గమనార్హం. మీకు అనుమతి ఇవ్వడం కుదరదని నిర్మొహమాటంగా చెప్పారు. ఐతే గ్రౌండ్‌ఫ్లోర్‌కి మాత్రం ఈయనకు విద్యుత్‌మీటరున్నది. మరి దీన్నే మిగిలిన అన్నిఫోర్లకూ వాడుకుంటారా, లేక విద్యుత్‌శాఖలోని దొడ్డిదార్లను వెదుక్కుంటారా అనేది చూడాలి. బఫర్‌జోన్ లో విద్యుత్‌వారు కూడా అలాంటి వాటికి సహకరిస్తే వారిమెడకూ వ్యవహారం చుట్టుకోకతప్పదు.

**వ్యవసాయ భూములకు అనుమతులివ్వరు**

వ్యవసాయ భూములను కనీసం కన్వర్షన్ చేయకుండా, గజాల్లో అమ్మేసిన వాటిల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ భవన నిర్మాణాలకు అనుమతులివ్వరాదని ప్రభుత్వం మున్సిపాలిటీలు,గ్రామ పంచాయతీలకు స్పష్టం చేసింది. కాంగ్రెస్ సర్కార్ వచ్చాక ఈ ఏడాది మార్చి 31 వరకూ దరఖాస్తుల గడువుని పొడిగించిందని, అప్పుడైనా దరఖాస్తు చేసుకున్నవారికి మాత్రమే అవకాశం ఉంటుందని, అదీనూ ఆయా భూముల పై ఏవిధమైన కోర్టు కేసులున్నా ఎల్ఆర్ఎస్ కి అనర్హమని కూడా తేల్చిచెప్పింది. ఈ పర్యవసానాలతో భద్రాచలం రోడ్‌లోని ఖాళీ జాగాల ధరలు కుప్పకూలాయి. మొన్నటిదాకా అమ్మేవాళ్ళే లేరు. ఇప్పుడు ఎవరైనా అమ్మినా కొనడానికి ముందుకు రాని పరిస్థితి. చదరపు గజం ధర రూ.40వేలకు ఎగబాకిన స్థితినుంచి ఈరోజున ఇలా మారింది.

# రాష్ట్ర వ్యాప్తంగా 44లక్షల ఎకరాల్లో పత్తి సాగు

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు సిసిఐ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల పంట దిగుబడి తగ్గి రైతులు కష్టాల్లో ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 44లక్షల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేశారని, అధికారులు సిసిఐ కేంద్రాలను ఎప్పటికిప్పుడు పరిశీలించి రైతులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. ప్రైవేటు వ్యాపారులు కూడా మద్దతు ధరకే రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలన్నారు. మిర్చి,పత్తికి వాతావరణ పరిస్థితులు అనుకూలించడం లేదన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తే మార్కెటింగ్ సమస్యలు ఉండవన్నారు. రాష్ట్రం మొత్తం మీద పెద్ద ఎత్తున ఆయిల్ పామ్‌పై దృష్టి సారిస్తున్నారు. ఎక్కువ ఆదాయం వచ్చే పంటల వైపు రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. రైతులు పండించిన పంటలను నష్టం వచ్చిన ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద ఏ సమస్య వచ్చిన రైతులు అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తారన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**ఖమ్మం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాదాన్యత ఇచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన కె.దుర్గ తన భర్త మరణించారని తనకు వితంతువు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మండల ఎంపిడివోకు ఎండార్స చేస్తూ విచారణ చేసి అర్హత మేరకు పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మంనగర పాలక సంస్థ పరిధిలో రామన్నపేట కాలనీ వాసులు 60వ డివిజన్‌లో వరదల కారణంగా ఇండ్లు పూర్తిగా మునిగిపోయాయని, సర్వేపూర్తయినప్పటికి తమకు ప్రభుత్వ సహాయం అందలేదని దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్‌కు ఎండార్స్ చేస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగర పాలక సంస్థ 37వ డివిజన్‌కు చెందిన తలారి సుగుణమ్మ, తన భర్త చనిపోయారని తనకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి నెల 35 కిలోల బియ్యం వచ్చే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని, పరిశీలించి తగు చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, జెడ్పి సీఈవో దీక్షారైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

(మొదటి పేజీ తరువాయి..)

మావోయిస్టులు పెద్ద ఎత్తున సమావేశం అయ్యారన్న ఇంటిలిజెన్స్ సమాచారం మేరకు భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఐదురుగు మావోయిస్టులు మృతి చెందారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని పరిశీలించిన భద్రతా బలగాలకు మావోయిస్టులుల సామాగ్రి లభ్యంమైయ్యాయి. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు విఘాతం కల్పించేందుకు ఈ సమావేశం అయినట్లు మహారాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించినట్లు తెలిసింది. గడ్చిరోలి అడిషనల్ సూపర్‌డెంట్ ఆఫ్ పోలీస్ యతీష్ దేశ్ ముఖ్ అడిషనల్ సూపరిండెంట్ పోలీస్(అడ్మినిస్ట్రేషన్) ఎం.రమేష్ నేతృత్వంలో ఈ ఎన్ కౌంటర్ జరిగింది. ఎదురుకాల్పుల్లో సి-60 పాత్ ఫైండర్ సిఆర్‌పిఎఫ్ బలగాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి దారుణహత్య

**- ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్**

**- విచారణ వేగవంతం చేసిన పోలీసులు**

*జూలూరుపాడు, ప్రభాతవార్త:*
అనుమానాస్పద స్థితిలో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన మండల పరిధిలోని రాచబండ్ల కోయగూడెంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. రాచబండ్ల కోయగూడెం గ్రామానికి చెందిన కుంజా బిక్షం అనే వ్యక్తి గ్రామం సమీపంలోని నీటిమడుగులో విగత జీవిగా పడి ఉండటాన్ని



పోలీసులకు అందిన సమాచారం మేరకు జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్‌లు మృతదేహాన్ని వెలికి తీయించి పంచనామ నిర్వహించారు. మంత్రగాడు అన్న నెపంతో హత్య జరిగిందా లేదా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే కోణంలో విచారణ



వేగవంతం చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనుమానితులగా బావిస్తున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహిళలు శ్రమదోపిడి చేస్తున్న మనువాదం, పెట్టుబడిదారి విధానంపై పోరాడాలి

**- ఐద్వా రాష్ట్ర నాల్గవ మహాసభలు**

*కొత్తగూడెం, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*
మహిళల శ్రమదోపిడీ చేస్తున్న మనువాదం, పెట్టుబడిదారి విధానాలపై పోరాటాలు కొనసాగించాలని ఐద్వా జాతీయ సీనియర్ నాయకురాలు, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకారత్ పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా ఐద్వా రాష్ట్ర నాల్గవ మహాసభల సందర్భంగా కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన భారీ మహిళా బహిరంగ సభలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆర్‌ఎస్‌ఎస్ నాయకత్వంలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం త్రిశూల్ విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు. ఆ విధానాలు ఏంటంటే ఒకటి



పెట్టుబడిదారి, కార్పోరేట్ అనుకూల ఆర్థిక విధానాలు, రెండవది మతోన్మాద భావజాలం, ఇది లౌకిక వాదానికి, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి పూర్తి వ్యతిరేకమైనది. మూడవ విధానం మహిళలను తిరోగమన బావాజాలం వైపు నడిపించే మనువాద సిద్ధంతం. ఈ మూడు త్రిశూల విధానాలను అనుసరించడం ద్వారా



బీజేపీ ప్రభుత్వం మహిళా హక్కులను ముప్పేట దాడి చేస్తుందని, దేశంలో ఒక్క శాతంగా ఉన్న కార్పోరేట్ అధిపతులకు 40 శాతం సంపదను శాసిస్తున్నారని, సంపద ఒక వైపే పోగుపడటం ద్వారా అసమానతలు తీవ్రస్థాయిలో పెరుగుతున్నాయని, ఇందుకు బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న త్రిశూల విధానాలే కారణమని అన్నారు. పురుష ఆధిక్యత సమాజంలో మహిళలను తిరోగమన భావజాలం వైపు బీజేపీ నడిపిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో 49 శాతం వాటాలను ప్రైవేట్‌పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని అన్నారు. దీని ఫలితంగా వేలాది మంది కార్మికులు జీవనోపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులకు వెళ్తున్న వారిలో 95 శాతం మంది మహిళలే ఉన్నారని, వారు రోజుకు 3 వేల కిలోల మట్టిని మోసినందుకు రూ.250 ఇస్తున్నారని, ఈ రకమైనటువంటి దోపిడీ ఆమోదించదగింది కాదని అన్నారు. ఆన్‌లైన్ మస్టర్ పేరుతో తంబులు పడక వేతనాలు రావడం లేదని పేర్కొన్నారు. మోడీ చెప్తున్న డిజిటల్ ఇండియాలో ఉపాధి హామీ కార్మికులకు



వేతనాలు వచ్చే అవకాశం లేదని, మరి ఇదెక్కడి డిజిటల్ ఇండియా అని ఆమె ప్రశ్నించారు. మోటూరి ఉదయం, లీలా సుందరయ్య, మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ, మానికొండ సూర్యవతి లాంటి త్యాగధనుల పోరాట వారసత్వాన్ని ఐద్వా పునికి పుచ్చుకొని మనువాద భావజాలం పైన, పెట్టుబడిదారీ విధాన దోపిడీపైన తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో భారీ ర్యాలీ చేశారు. పాత డిపో సెంటర్ నుంచి సూర్యోదయ స్కూల్ వరకు ఈ భారీ బహిరంగ ప్రదర్శన జరిగింది. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ధరలు నియంత్రించాలని, మద్యపానం నియంత్రించాలని, ప్రభుత్వ విద్యా, వైద్యం పటిష్టంగా అమలు చేయాలని వారు నినదించారు. ఈ కార్యరకమంలో ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి, జాతీయ కోశాధికారి పుణ్యవతి, జాతీయ ఉపాధ్యక్షురాలు సుదా సుందర రామన్, మల్లు లక్ష్మి, అధ్యక్షురాలు అరుణ జ్యోతి, ఉపాధ్యక్షులు జ్యోతి, బుగ్గవీటి సరళ, సీతాలక్ష్మి, ఎం.జ్యోతి పాల్గొన్నారు.

## డిపిఓపై ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైన ఎంపిడివోలు...!!

**తమను అవమానాలకు గురిచేస్తున్నాడంటూ ఆవేదన**

**పోలీసులతో విచారణ జరపాలని కోరేందుకు నిర్ణయం**

**ఈనెల 23న కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్న ఎంపీడీవోలు సంఘం**

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:*
జిల్లా పంచాయతీ అధికారి తీరు మండల అభివృద్ధి అధికారులకు ఇబ్బందికరంగా మారింది. పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడివోల మాట వినాల్సిన అవసరం లేదని జిల్లా పంచాయతీ అధికారి చెప్పడంపై ఎంపీడీవోలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నేలకొండపల్లి మండలంలో డిపిఓ పర్యటన సందర్భంగా ముదిగొండ ఎంపీడీవోను అవమానపరిచారని, మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురంలో డిప్యూటీ సీఎం సభ నిర్వహించిన సందర్భంలో కూడా పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో మాట వినాల్సిన అవసరం లేదని ఆయన అన్నట్లు ఎంపీడీవోలు ఆరోపిస్తున్నారు. సమీక్ష సమావేశాలు నిర్వహించే సందర్భంలో ఎంపీడీవోలకు పని ఏమీ లేదని, కేవలం ఎన్ఆర్ఈజీఎస్ పనులు చేయించడం తప్ప వేరే పనేమి లేదని అంటూ తమను అవమానానికి గురి చేశారని ఎంపీడీవో సంఘం జిల్లా కలెక్టర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. కలెక్టర్‌కు ఈ నెల 23న ఆలేఖను అందజేయనున్నట్లు ఎంపీడీవోల సంఘం తెలిపింది. ఇటీవల రఘునాథపాలెంలో అంగన్‌వాడీల సమీక్ష సమావేశంలో కూడా అంగన్‌వాడీ టీచర్లతో డిపిఓ గొడవకు దిగారని అధికారులు ఆయనకు సర్దిచెప్పి గొడవ కాకుండా చూడాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు.

**- డిజిల్‌పోయించి డబ్బులు ఇవ్వాలని అడుగుతున్నారట -**

డిపిఓ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించినప్పుడు అక్కడే అధికారులు తన వాహనంలో డిజిల్‌పోయించి పదివేలు లేదా ఐదు వేలకు తగ్గకుండా ఇవ్వాలని సూచిస్తున్నట్లు ఎంపిడివోల సంఘం ఆరోపించింది. మండల అభివృద్ధి అధికారులుగా తాము గౌరవప్రదమైన పదవుల్లో ఉన్నప్పటికి తమను కించపరిచే విధంగా జిల్లా పంచాయితి అధికారి వ్యవహారం కొనసాగుతుందని దీనిపై విచారణ జరిపి అతనిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోల సంఘం జిల్లా కలెక్టర్‌ను కోరింది. డిపిఓ వ్యవహార శైలిపై ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసుల ద్వారా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆ సంఘం కలెక్టర్‌కు ఇవ్వనున్న ఫిర్యాదులో పేర్కొంది. ఇదిలా ఉంటే కల్లూరు డివిజన్‌లో జిల్లా పంచాయితి అధికారి సమీక్ష సమావేశాలు నిర్వహించే సందర్భంలో అక్కడ ఎంపీడీవోలకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదని వారు ఆరోపించారు.

## నేరాలు-దారుణాలు

### బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తులు





*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా జడ్జి గొల్లపూడి భానుమతి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొందిన బత్తుల రామారావులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కోర్టుల సిబ్బంది, న్యాయవాదులు వారికి అభినందనలు తెలిపారు.

### రాష్ట్రాన్ని అప్పులమయం చేసిన బిఆర్ఎస్సే

*నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*



ధనిక రాష్ట్రంగా చెప్పుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులమయంగా చేసిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుదేనని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు తీవ్రంగా ధ్వజమెత్తారు. పదేళ్ళపాటు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రభుత్వంరూ.8లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిందని ఆయన ఆరోపించారు. సోమవారం నేలకొండపల్లి నందు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగులకు నిరుద్యోగభృతి, దళితులకు దళితబంధు, మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఇస్తామని వాగ్దానం చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడి కూడా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ అందచేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నేతలు విమర్శించడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి పెద్దన్నగా బాధ్యత వహిస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, చెరువు స్వర్ణ, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, వంగవీటి నాగేశ్వరరావు, అయినతబోయిన శ్రీనివాసరావు, బచ్చలకూరి నాగరాజు, గూడవల్లి రామబ్రహ్మం, నల్లాని మల్లిఖార్జున్‌రావు, మోర మల్లయ్య, వేగినాటి లక్ష్మినర్సయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, గుండా బ్రహ్మం, మానుకొండ వెంకటేశ్వరరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వర స్వామి హంసవాహన సేవ

*గార్ల, అక్టోబర్21 ప్రభాతవార్త:*
మండల పరిధి మర్రిగూడెం సమీపాన స్వయంభూగా వెలసిన శ్రీపురం దేవాలయంలో ఆదివారం రాత్రి శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవేట వేంకటేశ్వరస్వామికి హంసవాహన సేవ వైభవంగా నిర్వహించారు. కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా స్వయంభూగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వస్వామి బ్రహోత్సవాలలో భాగంగా 5వరోజు స్వామివారి ఆలయంలో కనుల పండువగా తెప్పోత్సవం నిర్వహించారు. స్వామివారి తెప్పోత్సవం అనంతరం హంసవాహన సేవా నిర్వహించడం ప్రతియేటా ఆనవాయితీగా వస్తుంది. వంశపారంపర్య అర్చకులు స్వామివారి ఆలయంలో రాత్రి వేదమంత్రోత్సరణలతో నిత్యహవనము, బలిహరణము నిర్వహించారు. రాత్రి గం. 8.05ని.లకు అంగరంగ వైభవంగా అలంకరించిన ప్రత్యేక హంసరథంపై స్వామి అమ్మవారలను అలంకరించారు. ఈసందర్భంగా దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారిణి ఆర్. సమత, భక్తులతో కలిసి స్వామివారికి హరతీఇచ్చి గోవిందా నామస్మరణ చేస్తు హంసరథాన్ని ప్రారంభించారు. వేదమంత్రాల ఉచ్చరణ, సన్నాయి, మేళతాళాలతో ఆలయం చుట్టు ఏడుకొండలవాడ వేంకటరమణ గోవిందా.. గోవిందా.. నామస్మరణాలతో కనులపండువగా నిర్వహించారు. అనంతరం అర్చకులు సదస్యం, తీర్థప్రసాదగోష్టి నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చకులు రామాయణం గోవిందాచార్యులు స్వామి, అచ్యుత్‌తాచార్యులు స్వామి, విష్ణువర్థనాచార్యులు, నందకిషోరచార్యులు, ఆలయ నిర్వహణ అధికారిణి ఆర్.సమత, భక్తులు చంటి, తదితరులు పాల్గొన్నారు.




# రైతు భరోసా రైతులందరికి వేయాలి

**-రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**-బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రైతు హామీలు నెరవేర్చాలని వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతపట్టి స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుడు అకోజు సునీల్‌కుమార్ మాట్లాడుతూ .. రైతాంగ వ్యతిరేక చర్యలు చేపడుతున్న కాంగ్రెస్ ధ్వంద వైఖరి నశించాలని, ఎన్నికల్లో సీట్ల కోసం రైతులకు రైతు కూలీలకు కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని, బీఆర్ఎస్ ప్రభుత్వం 8000 ఇస్తున్నాదని, మేము రూ.15వేలు ఇస్తామని మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతు భరోసా రైతులకు ఎగుబట్టి పెట్టుబడి సాయం మరిచి రైతులతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ విధానం నశించాలని అన్నారు. ఆరు గ్యారెంటీలతో మహిళలకు మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని, ఎటువంటి సరదాలు లేకుండా రైతులకు రుణమాఫీ రైతులకు రైతు భరోసా రైతులకు ఎటువంటి సేవలు లేకుండా రైతు భీమా 24 గంటల వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించాలని, లేకపోతే రైతాంగ పోరాటం మరింత బలపడి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పోరాటంలో కొట్టుకుపోవడం ఖాయమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిరబోయిన వెంకటనరసమ్మ, అయినాల రామకృష్ణ, కోలా రాజు, గుంజా ఏడుకొండలు, తూటిక ప్రకాష్, కాపుల సూరిబాబు, బత్తుల నరసింహారావు, పసుపులేటి రమేష్, గోసుల శ్రీనివాస్, రాజుదేవర నాగరాజు, బడిశా నాగరాజు, కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, నరసమ్మ, తెల్లం రాణి, సుశీలమ్మ, సలోమి, సలీమా, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు అభినందనలు

**-లైబ్రేరియన్ వంశీకృష్ణ**

*చర్ల ప్రభాతవార్త:*



చర్ల గ్రంధాలయంలో ఉపాధ్యాయ(ఎంజిటీ) పోస్టులకు ప్రిపేర్ అయ్యి విజయం సాధించిన కారం నరేష్, తడికల రవికిషోర్, కణితి నవీన్‌కుమార్‌లను సోమవారం శాఖ కార్యాలయంలో లైబ్రేరియన్ వంశీకృష్ణ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చర్ల గ్రంధాలయంలో ఉన్నత ఉద్యోగాలకు సాధించేందుకు కావలసిన స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉన్నాయని, వాటిని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## ఎంపీహెచ్‌డబ్ల్యూ ట్రైనింగ్ స్కూల్‌లో ప్రవేశాల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ప్రభుత్వ గిరిజన ఎంపీహెచ్‌డబ్ల్యూ ట్రైనింగ్ స్కూల్‌లో 2024 -2026 విద్యాసంవత్సరం మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ మహిళల శిక్షణ కోర్సు కొరకు మొదటి సంవత్సరంలో ప్రవేశం నిమిత్తం ఇంటర్మీడియట్ ఏ గ్రూప్ వారైనా 17 సంవత్సరాల నుంచి ఆపైన సంవత్సరం వయస్సు గల అవివాహిత, వితంతు, విడాకులు పొందిన గిరిజన మహిళా అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్ట అధికారి బీ.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ అప్లికేషన్ కొరకు హెచ్‌టీటీపీ://సీహెచ్ఎఫ్‌డబ్ల్యూ:తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ నుంచి ఈ నెల 16 నుంచి 25వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల డౌన్‌లోడ్ చేఉకోవాలని రూ.200లు మాత్రమే ద కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిటీ వెల్ఫేర్, టీఎస్ హైద్రాబాద్ పేరు మీద డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకోవాలని, దీనితో పాటు సర్టిఫికేట్లు ప్రిన్సిపల్ గిరిజన ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) ట్రైనింగ్ స్కూల్ భద్రాచలం కార్యాలయంనకు ఈ నెల 26వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలని ఆయన కోరుతూ, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9490 370905, 99633 15325, 95 33966537లను సంప్రదించాలని సూచించారు.

## ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన రామయ్య

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో సోమవారం ముత్యాలతో భద్రాద్రి రామయ్య సీతాలక్ష్మణ సమేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా అర్చకులు ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ నిర్వహించారు. సాధన సేవా కాలం నిత్యబలిహరణం, అభిషేకం తదితర నిత్యపూజాధి కార్యక్రమాలు యధావిధిగా జరిపారు. అనంతరం బేడా మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ వేదికపై స్వామి వారి నిత్య కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.



## మాలమహానాడు ఆధ్వర్యంలో జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 25వ తేదీన జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ నేతృత్వంలో జరగబోయే మాలల మహాపాదయాత్రను జయప్రదం చేయాలని బూర్గంపహాడ్ మాలమహానాడు మండల అధ్యక్షుడు తుమ్మల కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకిస్తూ జరగబోయే మహా పాదయాత్రకు మండలంలో ఉన్న మాలలు కలిసికట్టుగా వచ్చి మాలల ఆత్మాభిమానంను కాపాడాలని, పార్టీలకు అతీతంగా మాలలు అందరూ పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎటువంటి షరతులు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రైతు హామీలను నెరవేర్చాలని వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలకు నిరసనగా మాజీ ఐటీ శాఖ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ .. రైతాంగ వ్యతిరేక చర్యలు చేపడుతున్న కాంగ్రెస్ ధ్వంద వైఖరి నశించాలని, ఎన్నికల్లో సీట్ల కోసం రైతులకు, రైతు కూలీలకు, కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని, బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10వేలు ఇస్తుందని, మేము రూ.15వేలు ఇస్తామని, మాయమాటలతో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతు భరోసా రైతులకు ఎగబెట్టి పెట్టుబడి సాయం మరిచి రైతులతో చెలగాటమాడుతున్నారని, ఈ నిరంకుశ విధానం నశించాలని అన్నారు. ఇచ్చిన హామీలన్ని నిలబెట్టుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, మండల మైనార్టీ అధ్యక్షుడు సాధిక్‌పాషా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వలదాస్ సాలయ్య, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, చల్లకోటి పూర్ణ, సూరం కృష్ణ, భూపల్లి నరసింమారావు, మెడగం శ్రీనివాస్‌రెడ్డి, సానికొమ్ము రామచంద్రారెడ్డి, బానోత్ శ్రీను, బురం శ్రీను, కర్రి నాగేశ్వరరావు మండల పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## రైతులకు రైతు భరోసా అందించాలి

**-బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులను పూర్తిగా మోసం చేసిందని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాల ప్రకారం రైతు భరోసాను రైతులకు అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ డివిజన్ నాయకుడు మానె రామకృష్ణ మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు లేని, పోని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇంతవరకు హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. రైతులకు రుణమాఫీ చేసామని చెప్పకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో రూ.2లక్షల రుణమాఫీ చేయలేదని, రైతు భరోసాను అందించలేదని ఆయన విమర్శించారు. ఇచ్చిన వాగ్ధానాలను తుంగలో తొక్కి రైతులను నిండా ముంచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆయన దుయ్యబట్టారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే రైతు భరోసా రూ.15వేల రైతలు ఖాతాలో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, కణితి రాముడు, జానిపాషా, తునికి కామేశ్వరరావు, అపకా వీర్రాజు, దామెర్ల శ్రీనివాస్, జోగా వెంకటరమణ, మోతుకూరి శ్రీకాంత్, గంగరాజు, జైసింహా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీలో ఉన్న ముసలమడుగు గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ముసలిమడుగు గ్రామానికి చెందిన వాగే సత్యం పూరింట్లో కరెంటు షాక్ సర్క్యూట్ సంబవించి మంటలు చెలరేగాయి. దీంతో ఇంటి పైకప్పు భాగానికి మంటలు వ్యాపించి పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న బట్టలు, వంట సామాగ్రి పట్టదారు పాస్‌పుస్తకాలు రూ.55వేల నగదు పూర్తిగా అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి. నిర్వసిత కుటుంబం కట్టుబట్టలతో రోడ్డున పడింది. నిరుపేద కుటుంబానికి చెందిన వాగే సత్యం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - అదనపు కలెక్టర్ వేణుగోపాల్

*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*

ప్రజావాణి కార్యక్రమంలో కార్యక్రమంలో వచ్చిన ప్రతీ ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రరజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా ధరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు



చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి భూమి అని కొందరు అక్రమంగా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని తొలగించాలని బానోత్ హరి చేసిన కోరారు, లక్ష్మీదేవిపల్లి మండలం హర్యా తండాకు చెందిన జాటోత్ సామా తన ఇంటి స్థలాన్ని



అక్రమించారని, న్యాయం చేయాలని కోరారు. ఇల్లెందు మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన చీమల లావణ్య తనకు జీవనోపాది కల్పించాలని కోరారు. అదే విధంగా మాదిగప్రోలు గ్రామానికి చెందిన విజయ తన భర్త చనిపోయాడని, తనకు వితంతు పెన్షన్ ఇప్పించాలని కోరారు.

# 2349మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ

## - సీఎండీ బలరాం ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ

## - హర్షం వ్యక్తం చేసిన కార్మికులు

*కొత్తగూడెం, - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 2349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ చేస్తూ యాజమాన్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ సీఎండీ బలరాం ఆదేశాల మేరకు అన్ని ఏరియాలకు ఉత్తర్వులు విడుదల చేశారు. సంస్థలో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూగర్భ గనుల్లో 190 మస్టర్లు, ఉపరితల గనులు, డిపార్ట్మెంట్‌లలో 240 మస్టర్లు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేశారు. సెప్టెంబర్ 1, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి



కల్పించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందిన వారసులను బదిలీ వర్కర్లుగా గుర్తిస్తూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న భూగర్భంలో పనిచేయడానికి యాజమాన్యం పోస్టింగ్‌లు ఇస్తుంటుంది. ఈ విధంగా గనులకు కేటాయించిన బదిలీ వర్కర్లు ఏడాదిలో కనీసం 190 మస్టేర్లు పనిచేసి ఉంటే వారిని జనరల్ మజ్దూర్లుగా యాజమాన్యం గుర్తిస్తుంది. ఉపరితల గనులు, విభాగాల్లో అయితే 240 మస్టర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. గతంలో ఈ ప్రక్రియకు ఏళ్ల తరబడి సమయం తీసుకుంటూ ఉండేవారు.

కాగా సీఎండీ బలరాం ప్రత్యేక చొరవ తీసుకొని ఉద్యోగం చేరిన వారు ఏడాదిలో 190 మస్టర్లు పూర్తి చేయగానే ప్రమోషన్ ఇవ్వాలని పర్సనల్ విభాగం అధికారులను ఆదేశించారు. సింగరేరణిలో ఒకేసారి 2349 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించిన నేపద్యంలో ప్రతీ ఒక్కరూ అంకిత బావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఆదేశించారు. గైర్హాజరీలు చేస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో 662 మంది, ఆర్జీ1 ఏరియాలో 552 మంది, భూపాలపల్లిలో 467 మంది, మందమర్రిలో 310 మంది, అడ్రియాలా ప్రాజెక్టులో 218 మంది, ఆర్జీ2 ఏరియాలో 50 మంది, కార్పోరేట్‌లో 25 మంది, మణుగూరులో 19 మంది, ఆర్జీ3లో 12 మంది, కొత్తగూడెంలో 16 మంది, ఇల్లెందు, బెల్లంపల్లిలో 9 మంది చొప్పున జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ చేశారు.

# ప్రగతిమైదాన్‌లో క్రికెట్ ప్రాక్టీస్ కోసం అనుమతి ఇవ్వాలి

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతి మైదాన్‌లో ఫుట్‌బాల్ నెట్‌లో క్రికెట్ ప్రాక్టీస్ కోసం అనుమతులు ఇవ్వాలని కొత్తగూడెం క్రికెట్ క్లబ్ ప్రతినిధులు కోరారు. క్రికెట్ క్లబ్, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పది సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు మొదలుకొని అండర్ 18 వయస్సు గల వారి కోసం క్రికెట్ ప్రాక్టీస్ ఉదయం, సాయంత్రం ఉంటుందని, అదే విధంగా



ఫుట్‌బాల్ నెట్స్‌లో ప్రాక్టీస్ చేయించేలా అనుమతి ఇవ్వాలని కోరారు. వేసవి శిక్షణా శిబిరాలు, సెలవుదినాల్లో పిల్లలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌ను కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం క్రికెట్ క్లబ్ ప్రతినిధులు కోరారు.

# ఆనందరావుకు సన్మానం

*రుద్రంపూర్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*



దిశ కమిటీ మెంబర్‌గా నియమితులైన రిటైర్డ్ జీఎం అందెల ఆనంద రావును ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. సింగరేణిలో సుధీర్ఘకాలం జనరల్ మేనేజర్‌గా సేవలందించిన ఆయన పార్లమెంట్ స్థాయి దిశ కమిటీ మెంబర్‌గా నియమించబడినందుకు ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, కార్పోరేట్ ఉపాధ్యక్షుడు పీతాంబరంలు శుభాకాంక్షలు తెలిపారు., తనకు ఈ అవకాశం ఇచ్చినందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డిలకు ఆనందరావు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్య కార్యక్రమాల పూర్తి నిర్వహణ ఆశాలదే

## - డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్



*కొత్తగూడెం, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*

జాతీయ హెల్త్ మిషన్ సూచనల మేరకు జిల్లాలోని ప్రతీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందిస్తున్న చికిత్స అమలును పక్కా ప్రణాళికతో ముందుకు తీసుకెళ్లి అమలుకు నమోదు ప్రక్రియను చేసేందుకు జిల్లాలోని 1411 మంది ఆశాలకు నమోదు పుస్తకాలను అందించడం జరిగింది. జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్‌నాయక్ వివరించారు. ఇందులో స్త్రీ ఆరోగ్యం, శిశు ఆరోగ్యం, నీరు, పారిశుధ్యం, రోగ నిరోధక శక్తి, పోషఖ విలువలు వంటి సేవలను ఆశాల ద్వారా అందించడం, స్థానికంగా వచ్చే రోగాలతో పాటు అంటు రోగాలను నిరోధించడం, వాటి వ్యాప్తిని అరికట్టడం సమీకృత ప్రాతమిక ఆరోగ్య రక్షణ పొందే వీలు కల్పించడం అన్ని రకాల సంక్రమిత, అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం తదితర విషయాలన్నీ ఈ పుస్తకంలో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత, పీవో డాక్టర్ బాలాజీ, డాక్టర్ మధువన్, ఆశాలు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# శాశ్వత మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలి



*జూలూరుపాడు, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*

జూలూరుపాడు మండల కేంద్రంలో శాశ్వత మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలని సీపీఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎర్రబాబు డిమాండ్ చేశారు. సోమవారం యాసా రోశయ్య అధ్యక్షతన మండల కౌన్సిల్ కన్వీనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పత్తి కొనుగోలు ద్వారా అత్యధిక ఆదాయం వస్తుందని, అధికారులు, ప్రభుత్వం వ్యాపారులకు కార్మికులకు కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, మార్కెట్ యార్డు కోసం సీపీఐ పెద్ద ఎత్తున గతంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారని, ఎమ్మెల్యే కూనంనేని ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర నరేంద్రకుమార్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా, ఎల్లంకి మధు, గార్లపాటి వీరభద్రం, చాంద్‌పాషా, తూము కోటయ్య, కాళోజీ రజిని, పొన్నెకంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# చాతకొండ బెటాలియన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*

మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో అదనపు కమాండెంట్ అంజయ్య ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమాండెంట్ మాట్లాడుతూ... శాంతిభద్రత పరిరక్షణలో రాత్రి, పగలు శ్రమించి వారి జీవితాలను త్యాగం చేసి సంఘ విద్రోహమా చేతులలో వీర మరణం పొందిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ మనం ఈ రోజు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సంవత్సరం వీర మరణం పొందిన వారి పేర్లను చదివి గుర్తు చేసుకొని అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఎండీ రషీద్, ఆర్ఐలు రామ సత్యనారాయణ, శ్రీరాంబ్రహ్మం, జీవీ రామారావు, శ్యాంప్రసాద్, ఆర్ఎస్సైలు, బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎంసేఫ్టీ శ్రీనివాసరావుకు సన్మానం

*రుద్రంపూర్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*

సింగరేణి సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాసరావును ఐఎన్‌టీయూసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్తగూడెం ఏరియాలో జీఎంగా, ఇతర ఏరియాల్లో జీఎంగా సేవలందించారని, సేఫ్టీ, కార్మిక అంశాలపై చర్చిండం జరిగింది. ఈ సందర్భంగా జీఎం సేఫ్టీని వారు సన్మానించారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, కార్పోరేట్ ఉపాధ్యక్షుడు పీతాంబరరావు, రాజేశ్వరరావు, గౌస్, చిలక రాజయ్య, నటరాజ్, మహేష్, సంజిత్, శేఖర్, కృష్ణ పాల్గొన్నారు.

# సైడ్ డైవర్షన్ రహదారి నిర్మించాలి

## రోడ్డుపై బైఠాయించి తాళ్ళపాయి ప్రజల ధర్నా గ్రామస్థులకు మద్దతు తెలిపిన అఖిలపక్ష నేతలు

*ములకలపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

ములకలపల్లి-తాళ్ళపాయి గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి వద్ద సైడ్ డైవర్షన్ రోడ్డు నిర్మించాలని కోరుతూ తాళ్ళపాయి వాసులు ఆందోళన చేపట్టారు. ఈనేపధ్యంలో సోమవారం ములకలపల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి దాదాపు 2గంటలు ధర్నా చేశారు. గ్రామ ప్రజలు కోంద్రు సుందర్‌రావు, గడ్డం ఉదయ్‌ల ఆధ్వర్యంలో దాదాపు 200ల మందితో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా రహదారి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం నేపధ్యంలో రైతులు, వృద్ధులు, విద్యార్థులు మండల కేంద్రానికి రావాలంటే రవాణాకు సుమారు రూ.200లు ఖర్చుచేయాల్సి వస్తుందన్నారు. బ్రిడ్జి వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రైలింగ్ వంతెన ప్రమాదకరంగా ఉందని ఇక్కడ అనేక మంది ప్రమామాదాలకు గురౌతున్నారని వాపోయారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే, మంత్రిలకు అందించినప్పటికి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆర్‌ఐ భద్రు ఆందోళన కారుల వద్దకు చేరుకొని వారితో మాట్లాడి నాలుగు రోజుల్లో స్వంత ఖర్చులతో సైడ్ డైవర్షన్ రహదారి నిర్మిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. దీంతో వారు ఆందోళన విరమింప చేశారు.

గ్రామస్థులకు అఖిలపక్ష నేతల మద్దతు:



రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న తాళ్ళపాయి వాసులకు అఖిలపక్ష నాయకులు మద్దతు తెలిపారు. గ్రామస్థులతో కలిసి ధర్నాలో పాల్గొని ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేసి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు, ఆదివాసీ లీగల్ అడ్వైజర్ ఊకే రవి, నరాటి రమేష్, ముదిగొండ రాంబాబు, టిడిపి నాయకులు పువ్వాల శ్రీను, శంకర్‌రావు, సుధకార్, వాడె నాగరాజు, మాజీ సర్పంచ్ వాడె నాగరాజు, గ్రామస్థులు కోంద్రు బాబు, కారం రాంబాబు, గడ్డం రాములు, కీసరి రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.




### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## జాతీయ జ్ఞాపకశక్తి ఛాంపియన్‌షిప్‌లో మెరిసిన ఆణిముత్యం

- జిల్లా ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన అఖిత్ తేజ్
- అఖిల్‌తేజ్‌కు పలువురి అభినందనల వెల్లువ






*పాల్వంచ టౌన్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*

వరల్డ్ మెమోరీస్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఇండియాస్ ఎ్ ం ఎ్ా రీ స్ ఛాంపియన్‌షిప్ నిర్వహించిన పోటీల్లో మణుగూరు రాధిక కాన్సెప్ట్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి అఖిల్‌తేజ్ జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చి విజయాన్ని సాధించాడు. తండ్రి వీరన్న పాల్వంచ మండలంలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో హిందీ ఉపాధ్యాయులుగా, తల్లి ఏజీహెచ్‌ఎస్ ఎల్సీ రెడ్డిపల్లిలో హిందీ టీచర్‌గా పనిచేస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చిన్నతనంలోనే జ్ఞాపకశక్తిలో అందరినీ ఆశ్చర్యపర్చాడు. జాతీయ స్థాయిలో 8వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు వచ్చినందుకు స్కూల్ యాజమాన్యం విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలో అఖిల్‌తేజ్ మొదటివాడు కావడం విశేషం. తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ... మా కుమారుడు జాతీయ స్థాయిలో వరల్డ్ మెమోరీస్ ఛాంపియన్‌షిప్ సాధించడం పట్ల ఆనందంగా ఉందని, దీనికి కృషి చేసిన పాఠశాల యాజమాన్యానికి, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ అద్భుతమైన విజయాన్ని సాధించిన అఖిల్‌తేజ్‌ను భవిష్యత్తులో జరిగే అన్ని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని కోరుకుంటున్నామని రాధిక కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులందరినీ ఈ రకమైన పోటీ పరీక్షల్లో పాల్గొనమని ప్రోత్సహిస్తున్నామని చైర్మన్, డైరెక్టర్ తెలిపారు.

## పీవీకే 5 గని మేనేజర్‌ను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు



*రుద్రంపూర్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*

పీవీకే 5 గని మేనేజర్‌ను టీబీజీకేఎస్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఏరియా ఉపాధ్యక్షుడు గడప రాజయ్య ఆధ్వర్యంలో పీవీకే 5 పిట్ సెక్రటరీగా నెమిళ్ల వెంకటేశ్వర్లును అధికారికంగా ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా దొంతర పోయిన శ్రీణివాస్, టీబీజీకేఎస్ ఏరియా బ్రాంచి సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది. వీరిద్దరినీ మేనేజర్‌కు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, కూసన వీరభద్రం, రాసూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గార్ల రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి చేయాలి



*గార్ల, అక్టోబర్21 ప్రభాతవార్త:*

ప్రయాణికుల సౌకర్యార్థం గార్ల రైల్వేస్టేషన్ అభివృద్ధి ఆధునీకరణకు తమవంతుగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కోరారు. గార్లరైతుబంధు సమితి కోఆర్డినేటర్ పానుగంటి రాధాకృష్ణ సోమవారం ఖమ్మం పట్టణంలో ఎంపిక్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు వనతిపత్రం అందించి గార్ల రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం రైళ్ళ నిలుపుదల, ప్లాట్‌ఫాం పెంపు, ఎక్స్‌ప్రెస్‌ల కోచ్ వివరాలకై డిస్ప్లే బోర్డుల ఏర్పాటు చేసి అభివృద్ధి, ఆధునీకరణకు కృషి చేయాలని ఈసందర్భంగా రాధాకృష్ణ కోరారు. ఈవిషయాలపై రైల్వేబోర్డు సమావేశంలో గార్ల రైల్వేస్టేషన్ ఆధునీకరణ, సమస్యల విషయాలపై చర్చ జరిపి అమలుకు కృషి చేయాలని కోరారు.

## నల్సా హెల్ప్‌లైన్ నంబర్ స్టిక్కర్ ఆవిష్కరణ



*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారు జారీ చేసిన హెల్ప్‌లైన్ నంబర్ 15100ను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేసేందుకు రూపొందించిన స్టిక్కర్లను సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా బస్టాండ్, బస్సుల్లో, ట్యాక్సీ స్టాండ్‌లు, హాస్పిటల్స్, కలెక్టర్ కార్యాలయం, అన్ని ప్రభుత్వ కార్యాల యాలు, బ్యాంకులు, జైళ్లు, పోలీస్ స్టేషన్లు, రద్దీగా ఉండే ప్రదేశాల్లో వీటిని ప్రదర్శిస్తారని అన్నారు. ఉచిత న్యాయ సలహాలు, సందేహాలను నివృత్తి చేసుకోవడం కోసం ఈ టోల్‌ఫ్రీనంబర్‌సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి భానుమతి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్ రావులు పాల్గొన్నారు.

## కల్లోజిని పరామర్శించిన వద్దిరాజు




*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు, సీనియర్ విలేఖరి కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి కొద్దిరోజుల క్రితం చనిపోయారు. రాజ్యసభ్య సభ్యుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వద్దిరాజు రవిచంద్ర హేమచంద్రాపురంలోని ఆయన ఇంటికి వెళ్లి కల్లోజి జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఆయన వెంట ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ఇస్మాయిల్, కొట్టి వెంకటేశ్వర్లు, రాంమూర్తి, దామోదర్, రోహిత్, పురుషోత్తం, ఉపేందర్, మహేష్‌లు పాల్గొన్నారు.

## రోడ్డుపై ధర్నా చేసిన వారిపై కేసు నమోదు

*ములకలపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

ములకలపల్లి సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి వాహన రాకపోకలకు అంతరాయం కలిగించి, ప్రజలకు అసౌకర్యం కల్గించి ధర్నా చేసిన వారిపై స్థానిక పోలీస్‌లు కేసు నమోదు చేశారు. సోమవారం మధ్యాహ్నం కొంతమంది వ్యక్తులు గుంపులుగా కూడి చట్టం ఉల్లంఘించి రోడ్డుపై రాకపోకలకు అంతరాయం కలిగించి ప్రజలను సైతం భయానక వాతా వరణం కలిగించిన నేపథ్యంలో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ తెలిపారు. అక్రమంగా, చట్టవిరుద్ధంగా ప్రవర్తించిన వారిపై ఇదే విధంగా జరుగుతుందని పోలీస్‌లు హెచ్చరించారు. కేసు నమోదు అయిన వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ వెల్లడించారు.

## కెనాల్‌బండ్ ప్లాంటేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలంలోని పాండురంగాపురం పంచాయతీ పరిధిలో లోతువాగు నుంచి కెనాల్‌బండ్ ప్లాంటేషన్ పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. రైతులతో కలిసి స్వయంగా ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించారు. రైతుల భూములు కోతకు గురవుతున్న ప్రాంతం లోతువాగు కిన్నెరసాని వాగులో కలుస్తున్న ప్రాంతం, నేల మెత్తటి ఇసుకతో ఉందని, గతంలో రైతులు ఎదురు మొక్కలు వేసినా కానీ కోతకు గురికావడం జరిగిందని రైతులు చెప్పారు. ఉపాధి హామీ పథకం, ఇరిగేషన్ విభాగం సమ్వయంతో యాక్షన్ ప్లాన్ తయారు చేసి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాండురంగాపురం ఉన్నత పాఠశాలలో క్రీడల్లో రాణించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ తిరుపతి, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ వివేక్, ఇరిగేషన్ డీఈ రాణి, ఎంపీవో నారాయణ, ఏపీఎం రాంబాబు పాల్గొన్నారు.



# ఎర్రుపాలెంలో శాతావాహన ఎక్స్‌ప్రెస్ నిలుపుదలకు కిషన్‌రెడ్డి హామీ

*ఎర్రుపాలెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*
ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం రైల్వేస్టేషన్‌లో శాతావాహన ఎక్స్‌ప్రెస్ నిలుపుదల చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి రాష్ట్ర ప్రయాణీకుల సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి హన్మంతరావు వినతిపత్రం అందజేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని నల్లకుంట,. పద్మకాలనీ, హిమాయత్‌నగర్‌కు చెందిన బీజేపీ నాయకులు పాటేబండ్ల వినయ్‌కుమార్, గుడ్లవల్లేటి లక్ష్మీనారాయణ, వేమిరెడ్డి వెంకటరెడ్డి, రామిరెడ్డి, అన్వర్, రాజ్‌కుమార్, సామ్యూల్‌తో కలిసి సోమవారం కిషన్‌రెడ్డికి ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రుపాలెం రైల్వేస్టేషన్ గురించి కేంద్రమంత్రికి వివరిస్తూ నాలుగు శతాబ్దాలుగా ఈ రైల్వేస్టేషన్ ద్వారా ప్రయాణీకులు సేవలు అందుకుంటున్నారని, సరైన సౌకర్యాలు ఇక్కడ లేవని ప్రయాణీకులు ఎన్నో కష్టాలు పడుతున్నారని వివరించారు. 26సంవత్సరాల క్రితం మధిరలో ఆనాటి కలెక్టర్ గిరిధర్ సహకారంతో డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ జయచంద్రారెడ్డి, పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్‌తో కలిసి శాతావహన ఎక్స్‌ప్రెస్‌ను ఆపిన విషయాన్ని కిషన్‌రెడ్డికి గుర్తుచేశారు. దీనిపై ఆనందం వ్యక్తం చేసిన మంత్రి కిషన్‌రెడ్డికి స్వయంభు జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, తక్కెళ్లపాడు రాజరాజేశ్వరిదేవి ఆలయం గురించి హన్మంతరావు వివరించారు. శాతావాహన ఎక్స్‌ప్రెస్ ఎర్రుపాలెంలో ఆటం వలన ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, విజయవాడ, నెల్లూరు, తిరుపతి, గుంటూరు వెళ్లడానికి కనెక్షన్ రైలుగా ఉపయోగపతుందని తెలిపారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వెంటనే స్పందించిన మంత్రి కిషన్‌రెడ్డి రైల్వే జీకంకు లెటర్ రాయాలని తన పీఏకు ఆదేశాలిస్తూ జీఎంను తనతో మాట్లాడించాలని ఆదేశించినట్లు వారు తెలిపారు.

## క్షేత్రస్థాయి అధ్యయనానికి కేంద్ర అధికారులు రాక ...



*కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వంలోని సెంట్రల్ సివిల్ సర్వీస్‌లో వివిధ కేటగిరిలో ఎంపికైన అధికారులు కామేపల్లి మండలం జగన్నాథ్‌తండా గ్రామానికి సోమవారం రాత్రి చేరుకున్నారు.క్షేత్రస్థాయి అధ్యయనానికి అధికారుల బృందం రావడం జరిగింది.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ పలు అంశాల్లో శిక్షణ అందిస్తోంది.అందులో భాగంగా పల్లెల్లో ప్రజల



జీవన విధానం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై ఆరా తీయనున్నారు. 4రోజుల పాటు వారు ఇక్కడే బస చేయనున్నారు.జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈవో, డీపీవోల ఆదేశాల మేరకు ఎంపిడివో జి.రవీందర్,ఎంపివో పి.ప్రభాకర్‌రెడ్డి,పంచాయితీ స్పెషల్‌ఆఫీసర్ బండి సతీష్,పంచాయితీ కార్యదర్శి ఉమా వారికి తగిన ఏర్పాట్లు చేశారు.జగన్నాథ్‌తండాకు చేరుకున్న అధికారులు మనీష్ మీన ఐఏఎస్,సులేఖ జగర్వార్ ఏపిఎస్,నీలేష్ శ్రీకాంత్ గైక్వాడ్,అరుస్లెల్వాన్,మదివదని తదితరుల బృందానికి ఎంపిడివో జి.రవీందర్,ఎంపివో పి.ప్రభాకర్‌రెడ్డి,పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ బండి సతీష్,పంచాయితీ కార్యదర్శి ఉమా,ఏవో బి.తారాదేవి,డాక్టర్ నెల్లూరి చందన,ఏపిఎం కట్టా సురేందర్‌బాబు,మండల అధికారులు,ఉద్యోగులు, గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు.

### 24న జరిగే మండల సిపిఎం సభను జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*
ఈ నెల 24వ తేదీన మూటాపురం గ్రామం నందు జరుగనున్న సిపిఎం పార్టీ 9వ మండల మహసభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా
నాయకుడు, నేలకొండపల్లి మండల సిపిఎం ఇంచార్జ్ గుడవర్తి నాగేశ్వరరావు వెల్లడించారు. మండల సిపిఎం మహసభను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఎం నాయకుల బృందం సోమవారం మూటాపురం గ్రామం నందు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ మహసభకు ముఖ్యఅతిధిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హజరౌతారని ఆయన చెప్పారు. మహసభ సందర్భంగా భారీ బహిర్గసభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ మహసభలో మండల వ్యాప్తంగా 200 మంది పార్టీ కార్యకర్తలు ప్రతినిధులుగా హజరౌతారని ఆయన చెప్పారు.

## రైతులందరికీ పంట నష్టపరిహారం అర్హులందరికీ ఇవ్వాలి



*మధిర అక్టోబర్ 21, ప్రభాతవార్త :*
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులందరికీ పంట నష్టపరిహారం అందించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక బోడెపూడి భవన్ నందు సీపిఎం మధిర మండల కమిటీ సమావేశం ఊట్ల శంకర్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధర అందక రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు నాయుడు, వడ్రానపు మధు, శ్రీరాములు, వీరాచారి, వెంకాయమ్మ, షేక్ ఉద్దండు సాహెబ్, బాజినేని వెంకటనరసయ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### జిల్లా రాష్ట్ర స్థాయిలో ఎంపికైన సర్వజ్ఞ విద్యార్థులు




*ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 21,ప్రభాతవార్త:*
ఈనెల కొత్తగూడెంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన అండర్ 17 పుట్‌బాల్ అండర్ 17,14 టేబుల్ టెన్నిస్ సర్వజ్ఞ విద్యార్ధులు పాల్గొని విజయకేతనం ఎగురవేశారు. అండర్ 17 పుట్‌బాల్‌లో బి.మహిదర్, ఆర్‌పి.ధ్రువరాజ్,ఎ.మోక్షగ్న్య తనిస్,అండర్ 17, 14 టేబుల్ టెన్నిస్‌లో ఆర్.చార్విక్,ఎస్.కె. ఫజ్లిల్ సర్వజ్ఞ విద్యార్ధులు పాల్గొని విజయం సాధించి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు.అదే విధంగా బి.మహిదర్ అండర్ 17 పుట్‌బాల్ తరపున నవంబర్ 2వ వారంలో జమ్ముకాశ్మీర్‌లో జరగబోయే క్రీడలలో పాల్గొనడానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ బంగారు పథకాలు సాధించిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ చదువుతో పాటు విద్యార్ధులకు ఆటలలో శిక్షణ ఇస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ వాళ్ళ యొక్క మనోధైర్యముతో పాటు ఏకాగ్రతకు, క్రమశిక్షణకు ఆటలు ఎంతో ముఖ్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీమతి నీలిమ రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్ధులందరినీ అభినందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు సర్వజ్ఞ ఎప్పుడు తోడుగా ఉంటుందని అలానే వారు మున్ముందు మరెన్నో విజయాలు సాధించాలని తెలియజేస్తూ వారి సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.




**మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ**

## ఏకరూప దుస్తుల పంపిణీ



*ఎర్రుపాలెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని బనిగండ్లపాడు బీసీ కాలనీ పాఠశాలలోని విద్యార్థులకు రెండో విడత ఏకరూప దుస్తులను సోమవారం మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, అంకమ్మతల్లి ఆలయ పూజారి వేమిరెడ్డి వెంకటరెడ్డి, హెచ్ఎం గురునాథరెడ్డి, ఉపాధ్యాయులు చిన్నప్ప, పొదిలి సాంబశివరావు, వలంటీర్లు లక్ష్మీ, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

### - మధిర టౌన్ స్టేషన్లో రికార్డులు పరిశీలించిన ఏసీపీ





*మధిర అక్టోబర్ 21, ప్రభాతవార్త :*
బాదితుల నుండి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేయడంతో పాటు వస్తే తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని వైరా ఏసీపీ రెహమాన్ సూచించారు. సోమవారం వార్షిక తనిఖీలలో భాగంగా మధిర సర్కిల్ పరిధిలోని మధిర టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. స్టేషన్‌కి వచ్చిన ఆయనకు ఎస్ఐ ఎన్.సంధ్య పోలీస్ రోల్‌కాల్‌తో గౌరవ స్వాగతం పలికారు. అనంతరం ఏసీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న తీవ్రమైన నేరాల సి.డి.ఫైల్స్, స్థిరాస్తి, చోరీలు, ఐటీ కేసుల రికార్డులను పరిశీలించి ప్రస్తుత స్థితిగతులపై ఎస్ఐ సంధ్యను వివరణ అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్.హెచ్.వో. సంధ్యకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతర ముందస్తు సమాచారాన్ని సేకరించడంతో పాటు పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితలకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని అన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని స్టేషన్ అధికారులు, సూచించారు.

## పినిరెడ్డిగూడెం సిపిఎం నూతన కార్యవర్గం

*గార్ల, అక్టోబర్21 ప్రభాతవార్త:*
మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామ సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి, సహాయకార్యదర్శిగా వంగూరి కొండయ్య, బాణోత్ నరేష్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టి సోమవారం తెలిపింది. గ్రామశాఖ మహసభలో 15మందితో కమిటిని ఎన్నుకోవడం జరిగింది. గత18 సంవత్సరాలుగా కొండయ్య పార్టిలో చురుకుగా పాల్గొనడమే కాక డివైఎఫ్ఐ ఇల్లందు డివిజన్ అద్యక్షులుగా కొనసాగుతున్నారని, డివైఎఫ్ఐ మండల కమిటి సభ్యులుగాను, గ్రామశాఖ అద్యక్షులుగాను నరేష్ గత కొంతకాలంగా కొనసాగుతున్నారని తెలిపారు.

## అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### - మణుగూరు లేబర్ ఆఫీసర్ బీఎన్.రాజు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21 :*

మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ పినపాక నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు లేబర్ ఆఫీసర్ బీఎన్.రాజు అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్ నందు ఆరు కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నాయని అన్నారు. యువతకు మరింత ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని అందులో భాగంగానే అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లో అత్యధిక కోర్సులు ప్రవేశపెట్టి ప్రవేశాలు జరుపుతుందన్నారు. మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కోర్సుల్లో మ్యాన్ ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్(ఒక సంవత్సరం), ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్(ఒక సంవత్సరం), ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్(ఒక



సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ పర్చ్యువల్ వెరిఫైర్(మెకానికల్- రెండు సంవత్సరాలు), అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మిషనింగ్ టెక్నీషియన్(రెండు సంవత్సరాలు) మెకానికల్ ఎలక్ట్రికల్ వెహికిల్( రెండు సంవత్సరాలు) కోర్సులకు ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న యువత ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు అన్నారు. ఈ ప్రవేశం పొందదలచినవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని తమ ఒరిజినల్ సర్టిఫికేట్‌లతో నేరుగా మణుగూరు ప్రభుత్వ ఐటీఐకు వచ్చి ప్రవేశం పొందాలన్నారు. ఈ అవకాశం పినపాక నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకుని మీ భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన విద్యార్థినికి ఆర్థిక సహాయం

### -అభినందించి ఆర్థిక సహాయం చేసిన ఐటిడిఏ పీవో బీ.రాహుల్

*భద్రాచలం, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో చదివి నీట్ ఎంట్రెన్స్ పరీక్షలో స్టేట్ ర్యాంకు 560 సాధించి ఎంబీబీఎస్‌లో సీటు సంపాదించిన భూక్యశ్రీవిద్య తోటి విద్యార్థినిలకు స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకురాలిగా



నిలవడం చాలా అభినందనీయమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో ఏంకూర్ మండల రేపల్లెవాడ గ్రామానికి చెందిన భూక్య శ్రీవిద్య, నీట్ పరీక్ష రాసి 560 ర్యాంకు, ఎస్టీ కోటలో ఎంబీబీఎస్ సీటు సాధించి వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్‌లో సీటు సంపాదించిందని ఆయన అన్నారు. నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన శ్రీవిద్య తల్లిదండ్రులు భూక్య వర్మ, మంగ కూతురు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయమని అన్నారు. మొదటి సంవత్సరం ఏంబీబీఎస్ కోర్సు చదవడానికి ప్రోత్సాహకంగా రూ.50వేలు ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్, బాలిక తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మునగ సాగులో రైతులకు లాభాలు

### ఎంపిడిఓ రామకృష్ణ

*పినపాక, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

మునగ పంట సాగుతో రైతులు ఎక్కువ లాభాలు పొంద వచ్చుని ఎంపిడిఓ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఎంపిఓ వెంకటేశ్వరరావుతో కలిసి మునగ సాగుపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు సంప్రదాయ సాగు విధానంలో వరి, పత్తి, మిరప వంటి పంటలనే నమ్ముకుని సాగు చేస్తున్నారని, ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలపై దృష్టి సారించి మరింత ఆర్థిక లాభాలను ఆర్జించవచ్చునని సూచించారు. మునగ సాగుకు ప్రభుత్వం రైతులకు ప్రత్యేక రాయితీ ప్రోత్సాహకాలు ఇస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మునగ సాగు విధానాలు, మార్కెటింగ్ సంబంధించిన పలు అంశాలను వివరించి రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. మండలంలో మునగ సాగుకు ఆసక్తి ఉన్న రైతులకు ఎంపిడిఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. అనంతరం తోగ్గూడెం, ఏడూళ్లబయ్యారం, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించిన ఆయన తొలగించిన కోనో కార్పస్ మొక్కల స్థానంలో గ్రామపంచాయతీ నర్సరీలో ఉన్న ఎత్తైన మొక్కలను నాటాలన్నారు. కార్యదర్శులను, సిబ్బంది పనితీరును అభినందించారు. పంచాయతీల్లో పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్లు, చెత్త సేకరణ పనుల్లో అలసత్వం, నిర్లక్ష్యం లేకుండా మల్టీ పర్పస్ వర్కర్లు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జైపాల్ రెడ్డి, సాంబశివరావు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఐటీఐలో మిగిలిన సీట్లకై ప్రవేశాల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం, ప్రభాతవార్త:*

ఆగష్టు 2024 సెషన్ కొరకు ఎన్‌సీవీటీ ఫ్యాటర్న్ కింద వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్‌లలో శిక్షణ పొందడానికి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో మొదటి దఫా, రెండవ దఫా, మూడవ దఫా, నాలుగవ దఫా, ఆరవ దఫాలో మిలిగిన సీట్ల కొరకు 7వ దఫా వాక్ - ఇన్ అడ్మిషన్‌ల ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు కోరుతున్నట్లు ఆర్‌ఐటీఐ భద్రాచలం ప్రిన్సిపల్ (ఎఫ్‌ఏసీ) టీ.ధర్మాచారి సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. 7వ దఫా వాక్ - ఇన్ అడ్మిషన్‌ల రిజిస్ట్రేషన్‌కు దాఖలు ఈ నెల 19 నుంచి 30వ తేదీ ఉదయం 3 గంటల లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని, రోజు వారీ ఆన్‌లైన్ మెరిట్ ప్రాతిపదికన మాత్రమే సంబంధిత ఐటీఐలో సీట్లు కేటాయించబడతాయని అన్నారు. ఈ నెల 19 నుంచి 30వ తేదీ ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి ప్రారంభించబడునని, కావున ఐటీఐలో సీటు పొందాలనుకునే వారు సంబంధిత ఐటీఐలో నిర్ణీత సమయంలో అనగా మధ్యాహ్నం 1 గంట లోపు ఐటీఐ రిజిస్ట్రేషన్ ఫామ్, ఒరిజిషనల్ సర్టిఫికేట్‌లు ఎస్ఎస్‌సీ మెమో, కాస్ట్, 1 నుంచి 10వ తరగతి వరకు బానోఫైడ్ సర్టిఫికేట్, టీసీ, ఫోటో గ్రాప్స్ (2), 1 సెట్ జిరాక్స్ కాఫీ ఇతర సంబంధిత సర్టిఫికేట్‌తో సంబంధిత ప్రభుత్వ/ ప్రైవేటు ఐటీఐలో హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. 7వ దఫా వాక్ - ఇన్ అడ్మిషన్ 2024 కొరకు ఆసక్తి గల అభ్యర్థులు ఇంతకు ముందు అప్లై చేసుకుని అభ్యర్థులు కొత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, అయితే ఇప్పటికి రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు కొత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఇది వరకే మొదటి దఫా, రెండవ దఫా, మూడవ దఫా, నాలుగవ దఫా, ఐదవ దఫా, ఆరవ దఫాలో సీటు పొందిన అభ్యర్థులు ట్రేడ్ మార్చుకొనుటకు అవకాశం కలదని అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు వినియోగించుకోవాలని సూచించారు.

# ప్రతి గిరిజన మహిళలకు చీరల పంపిణీ జరగాలి

*భద్రాచలం, ప్రభాతవార్త :*

గిరిజన గ్రామాలలోని 18 సంవత్సరాలు దాటిన గిరిజన మహిళల నుంచి మొదలుకుని ప్రతి ఒక్కరినితప్పనిసరిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హ్యాండ్ లూమ్ సొసైటీ ద్వారా సరఫరా చేసిన చీరలు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు అందజేయాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం ఐటిడిఏ పీవో బీ.రాహుల్ ఆదేశాలనుసారం భద్రాచలంలోని ఐకేపీ కార్యాలయంలో ప్రభుత్వం సరఫరా చేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రత్యేక అదికారి రమణయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆదివాసీ గిరిజన గ్రామాలైన మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద గిరిజన మహిళలను 14 మండలాలలో ఉన్న వారిని సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళల ద్వారా గుర్తించి, ఐకేపీ ఏపీఎం, సీసీల ద్వారా ప్రత్యేక అధికారుల సమక్షంలో పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. భద్రాచలం సెల్ఫ్ గ్రూప్ మహిలలు, గిరిజన మహిలలను కలుపుకుని 7220 చీరల పంపిణీ చేయడం జరిగిందని, దీనిలో 18 సంవత్సరాలు దాటిన గిరిజన మహిళలను మొదలుకుని ఇతర నిరుపేద గిరిజన మహిళలకు పంపిణీ చేయడానికి 5190 చీరలు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐకేపీ ఏపీఎం జగదీష్, సీసీలు సీతారాములు, రాంబాబు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంబీఏలో సీటు సాధించిన విద్యార్థినికు పీవో అభినందన

*భద్రాచలం, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో చదివి ఐసెట్ ఎంట్రెన్స్ పరీక్షలో 69,326 ర్యాంకు సాధించి ఎంబీఏలో సీటు సంపాదించిన బుద్దుల కవిత తోటి విద్యార్థినిలకు స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకురాలిగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో దుమ్ముగూడెం మండలం కొత్తమారేడు బాక గ్రామానికి చెందిన బుద్దుల కవిత, ఐసెట్ పరీక్ష రాసి 69,326 ర్యాంకు, ఎస్టీ కోటలో ఎంబీఏలో సీటు సాదించి కొల్హాపూర్ పాలమూరు యూనివర్సిటీలో ఎంబీఏలో సంపాదించిందని అన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన బద్దుల కవితకు తల్లిదండ్రులు లక్ష్మీ, గంగరాజు చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయమన్నారు. మొదటి సంవత్సరం ఎంబీఏ కోర్సు చదవడానికి ప్రోత్సహకంగా రూ.30వేలు ఆమెకు అందించడం జరిగిందని అన్నారు. చెక్కు అందించిన అనంతరం బాలికకు బాలిక తల్లిదండ్రులను అభినందిస్తూ ఖాళీ సమయంలో కింది తరగతి విద్యార్థిని, విద్యార్థులకు తప్పనిసరిగా మీ ప్రతిభను వారికి తెలియజేసి చదువు పట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తిని నింపాలని, తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం మోపకుండా నెలకు కొంత ఆర్థిక వెసులుబాటు చేసుకోవడానికి ప్రయత్నించాలని బాలికకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, బాలిక తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## రాష్ట్ర స్థాయి పోటీలకు హార్వెస్ట్ విద్యార్థులు

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు ఖమ్మంలో నిన్న సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన అండర్ 14, 17 చెస్, బాస్కెట్ బాల్ పోటీలలో హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు కావడం జరిగిందని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. చెస్ టోర్నమెంట్‌లో అండర్ 14బాలికల విభాగంలో ఎ.హిమ శ్రీనిక ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించి, అండర్ 17 చెస్ బాలుర విభాగంలో వి.సత్యప్రణవ్ మొదటి స్థానం, బి.రుత్విక్ ద్వితీయ స్థానం, బి.శశాంక్ సిద్దు తృతీయ స్థానం సాధించి త్వరలో మేడ్చల్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయిలో జరిగే చెస్ టోర్నమెంట్స్‌కు ఖమ్మం జిల్లా నుండి ఎంపిక కావడం జరిగింది.అండర్ 14 బాస్కెట్‌బాల్ బాలికల విభాగంలో కీర్తి స్వప్నిక, కార్తిక చుమయి, ఎస్.చైత్ర, తన్మయి, బి,జీవన్‌శ్రీ, నష్టాన్ బాలుర విభాగంలో పి.సాయి కౌశిక్, డి.ఉజ్వల్, ఎండి.గౌస్ అస్లామ్‌లు మంచి ప్రతిభ చూపి త్వరలో రంగారెడ్డి జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టులో స్థానం లభించింది. అండర్ 17బాస్కెట్‌బాల్ బాలికల విభాగంలో జోషిత, దర్శిని, నీతూశీతల్, హన్సీ, జె.దీక్షిత, ఐశానిలు బాలుర విభాగంలో ఎం.చేతన్, పి.లోహిత్,అక్షయ్‌లు మంచి ప్రతిభ చూపి త్వరలో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ,రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీలలో కూడా చక్కటి ప్రతిభతో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిరోజు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించి ఎక్కడ పోటీలు నిర్వహించిన విజేతలుగా తిరగిరావడం ఆనవాయితీగా కొనసాగుతుదంని తెలియజేస్తూ వీరికి శిక్షణ ఇచ్చిన చెస్ కోచ్, వ్యాయామ ఉపాధ్యాయులకు అలాగే వారికి ప్రోత్సాహన్ని అందించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.



## ప్రజావాణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### - మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య

**కార్పొరేషన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**
నగరంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజావాణి దరఖాస్తులో ఎక్కువగా రెవెన్యూకు సంబంధించినవి రాగా వాటిని ఏరోజు ఆరోజు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆర్ఓను ఆదేశించడం జరిగింది. సానిటేషన్‌కు సంబంధించిన దరఖాస్తులు రాగా అవి శానిటేషన్ సూపర్‌వైజర్‌కి ఇచ్చి వాటిని రేపు ఉదయం కల్లా పరిష్కరించి కమీషనర్ ఫొటోకు పంపాలని తెలిపారు. టౌన్‌ప్లానింగ్ కంప్లైంట్లు ఫీల్డ్ మీదకు వెళ్లి పరిశీలించాలని ఏసిపికి తెలియజేశారు. అవసరమైతే మీతో పాటు నేను కూడా ఫిల్డ్ విజిట్‌కు వస్తానని ఆ సమస్యలు ఏంటో ఆ ప్రదేశంలో తమకు చూపించాలని ఏసిపికి చెప్పడం జరిగింది. ప్రతి సెక్షన్‌కు ఒకరిని సిస్టం ఆపరేటర్‌గా పెట్టి కౌంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. కౌంటర్లలో దరఖాస్తులు చూసి అక్కడే పరిష్కారమైతే అక్కడే పరిష్కారం చేయాలని సూచించారు.




## భావి తరాలకు మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

### బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బావితరాల పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్‌శ్రేష్టలతో కలిసి బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై దృష్టిసారించి విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించి విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో సాధారణ ప్రజల ఆదాయం తక్కువ ఉన్నప్పటికి పిల్లలను ప్రైవేటు బడులకు పంపడానికి గల కారణాలను పరిశీలించామని, ప్రభుత్వ పాఠశాలలపై పూర్వ నమ్మకం కల్పించే దిశగా జిల్లాలో ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని,టీచర్లు బడులకురాని పిల్లలను ఎప్పటికప్పుడు ఫాలో ఆప్ చేస్తున్నామని,రుతుచక్రం సమయంలో ఆడపిల్లలు పాఠశాలలకు గైర్హాజరు కాకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల కనీస విద్యాప్రమాణాలు పరీక్షించి వాటిని క్రమపద్ధతిలో మెరుగు పర్చేందుకు చర్యలు చేపట్టామని, ప్రభుత్వ టీచర్లహాజరు ప్రతిరోజు చెక్ చేస్తున్నామని, తరగతి గదుల్లో పాఠ్యాంశాలు పిల్లలకు అర్ధమయ్యేలా బోదించేందుకు బెస్ట్ టిఎల్ఎంను అనుసరిస్తున్నామని మధ్యాహ్న బోజనం నాణ్యత పెంచామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో వస్తున్న మార్పులు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపేందుకు పిల్లల చదువులో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసేందుకు ప్రతినెలా మూడవ శనివారం సమర్ధవంతంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు పిలలలు పాఠశాలల్లో నేర్చుకున్న విషయాలు, హోంవర్క్ మొదలగు వివరాలు పేరెంట్స్ వాట్సాప్ నెంబర్లకు పంపుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల పరిజ్ఞానం పెంచేందుకు 15 పాఠశాలల్లో ఆంగ్ల ల్యాబ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం బైట్ చైల్డ్ పౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు కంప్యూటర్ విద్య అందడం చాలా సంతోషకరమని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో రెడు పాఠశాలల ల్యాబ్‌లను దత్తత తీసుకోవడం వల్ల 800 పైగా విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెండు పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ ఎడ్యుకేషన్, కోడింగ్ బేసిక్స్ వంటివి నేర్పించాలని, పిల్లలతో ఒక ఇంటరాక్టివ్ సెషన్ పెట్టి పిల్లల్లో ధైర్యం,నమ్మకం నింపాలని, వారికి స్ఫూర్తి ప్రదాతలుగా నిలవాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగపర్చడానికి బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చేస్తున్న ఈ ముందడగు రేపటి తరాల పురోగతికి కీలకంగా నిలవనుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పాల్గొన్న బ్రైట్‌చైల్డ్ ఫౌండేషన్ ఫౌండర్ కృష్ణ పాడిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం నిర్వహణకు ప్రణాళికలు రూపొందించామని అన్నారు. ఖమ్మం జిల్లాలోని రెండు ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 800 పైగా విద్యార్థులకు సహాయపడే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులు మాధవి, పాడిశెట్టి మరియెన్ పాలి, వంశీ కంచం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పాటిబండ్లకు శుభాకాంక్షలు తెలిపిన గ్రానైట్ స్లాబ్ ప్యాక్టరీ ఓనర్ అసోసియేషన్ నేతలు

**కార్పొరేషన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**
నూతనంగా ఎన్నికకాబడిన పాటిబండ్ల యుగందర్‌కు ఖమ్మం గ్రానైట్ స్లాబ్ ప్యాక్టరీ ఓనర్స్ ఆసోసియేషన్ నేతలు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాటిబండ్గ యుగందర్ మాట్లాడుతూ స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్స్, మార్కర్ అసోసియేషన్ సభ్యులకు ఎప్పుడూ కూడా అవినాబావ సంబందాన్ని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడు కూడా స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ వారికి అందించడానికి మేము అందరం కూడా సిద్దంగా ఉన్నామని నూతనంగా ఎన్నికకాబడినటువంటి సభ్యులందరికి మా సంఘం తరపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## బఫర్‌జోన్‌లో నిర్మించిన భవనం కూల్చివేత

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**
నగరంలో 34 డివిజన్ లో గొల్లపాడు బఫర్‌జోన్‌లో మల్లెంపూడి సతీష్ అనే వ్యక్తి పర్మిషన్ లేకుండా భవనం నిర్మించారు. ఆ భవనానికి మున్సిపల్ అధికారులు నోటిసులు అందించారు. కాని సదరు వ్యక్తి నిర్మాణం ఆపలేదు, నిర్మించినటువంటి భవనాన్ని తొలగించలేదు దీంతో మున్సిపల్ అధికారులు పాక్షికంగా తొలగించి మిగతా నిర్మాణాన్ని భవన యజమాని నిర్దిష్ట సమయం ఇచ్చి తొలగించుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.



## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి సోమవారం గుంటూరు వాస్తవ్యులు భాష్యం లక్ష్మీప్రసన్న, రామకృష్ణ దంపతులు రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్ధం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.




## నిత్యావసర సరుకులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 గనిలో ఓబీ వెలికితీత పనులు నిర్వహిస్తున్న దుర్గా ఇన్‌ఫ్రా మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని సంతోష్‌నగర్ బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు నిత్యావసర సరుకులు అందజేశారు. క్వింటా బియ్యం, 15కేజీల వంటనూనె, 25కేజీల పప్పులను పీకేఓసీ ప్రాజెక్టు మేనేజర్ దండమూడి రాంబాబు చేతులమీదుగా బాలవెలుగు పాఠశాల నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా ఓబీ కంపెనీ మేనేజర్ బిపిన్, సునీల్, హితేష్‌పోకర్, పాఠశాల నిర్వాహకులు బి.జగన్మోహన్‌రెడ్డి, సుహాసిని, దేవి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## పేదలపక్షాన నిరంతర పోరాటాలు

**- సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21 :*



పేదలపక్షాన వారి సంక్షేమం కోసం సీపీఐ నిరంతర పోరాటాలు చేస్తుందని సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. ఆయన సోమవారం శివలింగాపురం గ్రామశాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 26న సీపీఐ పార్టీ పుట్టి 100సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రతి కార్యకర్త శతజయంతి ఉత్సవాల విజయవంతం కోసం శ్రమించాలన్నారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, కొత్తపల్లి సీతారాములు, ఎస్వీ నాయుడు, ప్రవీణ్, సంపత్, రమేష్, కృష్ణ, మురళీ, నర్సింహారావు, రాయలింగు, సునీత, రమ్య, భారతమ్మ, పుష్ప, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు నిర్మించాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21 :*



మణుగూరు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మహిళల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లు నిర్మించాలని ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులతో పాటు మణుగూరు పట్టణ పరిసరప్రాంతాల ప్రజలు మణుగూరు పట్టణంలోని ముఖ్యమైన స్టేజీలలో మరుగుదొడ్లు లేకపోవడం వలన అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ సెంటర్, పీవీకాలనీ క్రాస్‌రోడ్డు వద్ద టాయిలెట్స్ నిర్మించాలని సింగరేణి సంస్థ యాజమాన్యం సీఎస్ఆర్ నిధుల ద్వారా నిర్మించాలని ఆయన కోరారు.

# సమర్ధవంతగా విధుల నిర్వహణకు క్షేత్ర స్థాయి అనుభవం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**జిల్లాకు క్షేత్ర స్థాయి పరిశీలనకు**

**వచ్చిన ఏఐఎస్, సిసిఎస్**

**2024 అధికారులతో**

**సమావేశమైన జిల్లా కలెక్టర్**

*ఖమ్మం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*

క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకున్నప్పుడే ప్రభుత్వ అధికారి, తన విధులను సమర్ధవంతంగా నిర్వర్తించగలరని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్ 2024 అధికారులకు తెలంగాణ డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థచే ప్రత్యేక ఫౌండేషన్ కోర్సులో భాగంగా జిల్లాలో క్షేత్ర పరిశీలనకు వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమయ్యారు. ఈ




సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఉద్యమాల జిల్లా అని, చారిత్రాకంగా ప్రాముఖ్యం కలిగిన జిల్లా అన్నారు. విప్లవ పోరాటాలకు రాజకీయ చైతన్యానికి ప్రతిక ఖమ్మం జిల్లా అని ఆయన తెలిపారు. షెడ్యూల్ ప్రాంతం,గిరిజన ప్రాంతం కలిగి సుమారు 27లక్షల జనాభా కలిగి, భిన్న సంస్కృతుల కలబోత ఖమ్మంజిల్లా అని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇద్దరు కేబినెట్ మంత్రులు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల చైతన్యవంతులని, అభివృద్ధిలో ముందుకు సాగుతున్న జిల్లా అని ఆయన తెలిపారు. అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనేంచేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తున్నది నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు. ప్రజలు ప్రశ్నిస్తున్నారని,ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని,వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన తెలిపారు. జిల్లాకు వచ్చిన అధికారులు 4బృందాలుగా జిల్లాలోని తిరుమలాయపాలెం, కామేపల్ల, సింగరేణి,ఏన్కూరు మండలాల్లో కేటాయించిన గ్రామాల్లో ఈ నెల 21 నుండి 28 వరకు 8 రోజుల పాటు పర్యటించి, క్షేత్రస్థాయిలో ప్రజల స్థితిగతులు, ప్రభుత్వ సంస్థల పనితీరు, ప్రభుత్వపథకాల లబ్ధిపై పరిశీలిస్తారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జెడ్పి సిఈవో దీక్షారైనా, ఎంసిహెచ్ ఆర్‌డి ప్రాంతీయ శిక్షణ కేంద్ర మేనేజర్ ఆనంద్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కుకై దరఖాస్తు చేసుకోండి

**తహసీల్దార్ అద్దంకి నరేష్**

*పినపాక, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉపాధ్యాయులు తమ ఓటుహక్కుకై దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ అద్దంకి నరేష్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులు నవంబర్ 6 తేదీలోపు ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మండలంలోని ఉపాధ్యాయులందరూ ఓటు నమోదు చేసుకుని ప్రజాస్వామ్యబద్ధంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## మీ సేవా నిర్వహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని మీసేవా నిర్వహకులు ప్రభుత్వ నిబంధలను ఖచ్చితంగా పాటించాలని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ తెలిపారు. దుమ్ముగూడెం మండలంలో ఉన్న మీసేవా ఆపరేటర్‌లతో దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వారితో మాట్లాడుతూ ... ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజులు తీసుకోవాలని, మీసేవాకు వచ్చే కస్టమర్లకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. లేనిపక్షంలో చర్యలు చేపడతామని వారిని హెచ్చరించారు. దుమ్ముగూడెంలో ఉన్న డేవిడ్ మీ సేవా, శ్రీవెంకటేశ్వర మీ సేవా, బాలాజీ మీ సేవా, అనిల్ మీ సేవా ఆపరేటర్‌లు, గిర్ధావర్‌లు కల్లూరి వెంకటేశ్వర్లు, నర్సింహారావు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో భారీ వర్షం

**-ఆనందంలో పొందిన రైతాంగం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలో సోమవారం సాయంత్రం పలు చోట్ల భారీ వర్షం పడింది. గత కొన్ని రోజులుగా వర్షాలు లేక రైతులు సాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ తరుణంలో సోమవారం సాయంత్రం నల్లబెల్లి,బండిరేవు, బైరాగులపాడు, గంగోలు, రేగుబల్లి, అంజుపాక, తదితర గ్రామాలలో భారీ వర్షం పడింది. రైతులు తాము వేసిన పంటలను దక్కించుకునేందుకు అనేక కష్ట, నష్టాలు భరించి, మోటార్ల ద్వారా, ఇంజన్‌ల ద్వారా తాము వేసిన పంట సేలల్లో సాగునీటి కోసం చేయరాని ప్రయత్నాలు చేస్తున్నారు. సోమవారం కురిసిన వర్షానికి ఆనందంవ్యక్తం చేస్తున్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు విచారణ పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి**

**ప్రణాళిక బద్ధంగా ఓటరు జాబితా సవరణ**

**స్వీప్ కార్యక్రమాల నిర్వహణ**

**ఓటర్ జాబితా రూపకల్పనపై జిల్లా కలెక్టర్‌లకు**

**విసి ద్వారా సమీక్షించిన సీఈవో**

*ఖమ్మం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*




ఎమ్మెల్సీ స్థానాల ఓటరు నమోదు, దరఖాస్తు విచారణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం హైద్రాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్,ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పనపై జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల విభాగ అధికారలతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలన్నారు. ఓటర్ జాబితా సవరణ 2025 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలన్నారు. ఓటర్ల నమోదుతో పాటు దివ్యాంగులు, థర్డ్‌జెండర్, సెక్స్‌వర్కర్ మొదలగు వర్గాలు ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలు చేపట్టుటకు ప్రణాళికలు తయారు చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రజా సంచారం అధికంగా ఉండే రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, మార్కెట్ మొదలగు ప్రాంతాల్లో ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పిస్తున్నామని,అవసరమైన పోస్టర్లు, ప్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ దరఖాస్తులు సకాలంలో పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమేశేఖర శర్మ, ఎలక్షన్ డిటి అన్సారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలి..

## నిరుపేదలకు సహాయం చేయడమే కాంగ్రెస్ విధానం.. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి..

కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కోరం

<u>ఇల్లెందు అర్బన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త</u>

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకుపోయి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన ఆ పార్టీ పట్టణ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం రుణ మాఫీ చేయకుండా, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వకుండా దుర్మార్గపు పాలన అందించిందన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు 11ఏండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చారన్నారు. పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలు, రాష్ట్ర నాయకులు రేవంత్‌రెడ్డిల నాయకత్వంలో ఎన్నికల్లో గెలిచి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతున్నదన్నారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, సబ్సిడిపై గ్యాస్ పథకం అందిస్తూ ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లు కూడా ఇవ్వబోతున్నామని గుర్తు చేశారు. త్వరలో అన్ని రకాల సేవల కోసం డిజిటల్ రేషన్ కార్డు రానున్నదని తెలిపారు. కూడు, గూడు లేని ఎంతో మంది నిరుపేదలు గత అసెంబ్లీ ఎన్నికల్లో మీతోపాటు కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశారని, అందుకే అధికారంలోకి వచ్చామన్న సంగతి మరవొద్దన్నారు. సంక్షేమ పథకాలు ముందుగా పేదలకు అందేలా వార్డుల్లోని నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించడంతోటు వారికి అవసరమైన పనులను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రయత్నించాలన్నారు. అప్పుడే జన నేతగా ఎదుగుతారని అన్నారు. మన నేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా గ్రామ, వార్డు స్థాయి నుండి పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని కోరారు. ఇప్పటికే బిజెపి గ్రాఫ్ దేశంలో తగ్గిపోయిన విషయం గత పార్లమెంట్ ఎన్నికల్లో తేలిపోయిందన్నారు. క్షేత్ర స్థాయిలో కష్టపడి పనిచేసే వారికి రాజకీయంగా మంచి భవిష్యత్ ఉంటుందని, దానిని దృష్టిలో పెట్టుకొని పార్టీ కోసం పని చేయాలన్నారు. చివరి పేద వాని వరకూ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.





**పార్టీలో చేరికలు కూడా ముఖ్యమే..**

పార్టీ బలోపేతానికి చేరికలు కూడా ముఖ్యమని ఎమ్మెల్యే నాయకులకు సూచించారు. పార్టీలో అంకితభావంతో పనిచేసేందుకు ముందుకు వచ్చే వారిని, ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులవుతున్న వారిని పార్టీలోకి తీసుకోవాలని అన్నారు. అప్పుడే పార్టీ బలోపేతం అవుతుందన్నారు. వార్డుల్లో సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి న్యాయం చేయాలన్నారు. ఇలా అనేక రకాల పద్ధతులను పాటిస్తూ పార్టీ ఎదుగుదలకు పాటుపడాలని, అప్పుడే సంపూర్ణ ఫలితాలు వస్తాయని కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేశారు.

**ప్రతి పక్షాల ప్రచారాలను తిప్పి కొట్టాలి..**

పార్టీపై, ప్రభుత్వంపై ప్రతి పక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను వెంటనే తిప్పి కొట్టాలని అన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ ముఖ్యమంత్రి, ప్రభుత్వ దిష్టి బొమ్మలను దగ్ధం చేస్తున్న విషయాలపై మీడియా, ఇతర మార్గాల ద్వారా ఖండించాలన్నారు. లేకుంటే అబద్ధాలే నిజాలయ్యే ప్రమాదం ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలను రోడ్డు మీదికి కూడా రాకుండా ఇబ్బందులు పెట్టిన విషయం గుర్తు చేశారు. అయితే వారిలా తప్పుడు పద్ధతుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించదని తెలిపారు. అంతకుముందు పలువురు కార్యకర్తలు, నాయకులు పార్టీ బలోపేతంపై అభిప్రాయాలను ఎమ్మెల్యేతో పంచుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ అనసూయ, నాయకులు దొడ్డ డానియేల్, మడుగు సాంబమూర్తి, పులిగళ్ల మాధవరావు, బొళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, జాఫర్, ఈసం నర్సింహారావు, పడిదల నవీన్, 24వార్డుల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్, ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్‌గా గోపాల్‌రెడ్డి నియామకం

<u>కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:</u>

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఆదర్శ రైతు, మాజీ కామేపల్లి సొసైటీ అధ్యక్షులు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి తెలంగాణ అగ్రికల్చర్, ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్‌గా సోమవారం నియమితులైయ్యారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి ప్రాథమిక దశ నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీలోనే బాధ్యతగా, సమర్ధవంతంగా పనిచేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తగిన గుర్తింపును పొందారు. పార్టీ అభివృద్ధికి, ఎన్నికలలో విజయ సాధనకు, గ్రామ సీమల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా సైనికుడిలా పనిచేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో మాజీ మంత్రులు రామ్‌రెడ్డి వెంకటరెడ్డి, రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి సోదరుడు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు



రాంరెడ్డి చరణ్‌రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డికి ఇటు పార్టీలోను అటూ ప్రభుత్వంలోనూ తగిన గుర్తింపునిస్తామని స్పష్టం చేశారు. చేసిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు నిలబెట్టుకున్నారు. గోపాల్‌రెడ్డి తెలంగాణ అగ్రికల్చర్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్‌గా నియమితులు కావడం పట్ల కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నర్సయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, నాగండ్ల జగ్గయ్య, దారావత్ అనురాధ, దేవేండ్ల రామకృష్ణ, దొడ్డ వేణు, మాలోత్ బావ్‌సింగ్, ముక్తి సాంబశివరావు, అజ్మీర శివనాయక్, భూక్యా శ్రీరాములు, మాలోత్ ప్రేమ్‌కుమార్, అజ్మీర రాందాసునాయక్, కొర్ర రాములు, భూక్యా సీతారాములు, అజ్మీర శివ, గండు సాగర్, బోడ రాజేష్, గుగులోతు గోపి, భట్టు నాను, కిన్నెర నాగయ్య, చామంతుల విశ్వనాథం, మండల ప్రజలు, రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పాత లింగాల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. టపాసులు కాల్చి సందడి చేశారు. ఆనందోత్సవంతో స్వీట్లు పంపిణీ చేశారు.

## పండితాపురంలో పిడుగు పాటుకు మేకలు మృతి

<u>కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:</u>

పిడుగు పాటుకు గురై 6మేకలు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఈ సమయంలో కొండారెడ్డి చెరువు కట్టపై పిడుగుపడింది. పిడుగుపాటుకు గురై పాటిబండ్ల సుదర్శన్, దాసరి సురేష్, మోదుగు కరుణాకర్



కు చెందిన 6మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. మేతకు వెళ్ళిన మేకలు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. మేకల కాపంరి పాటిబండ్ల యశోద పిడుగుపాటుతో ఒక్కసారిగా సొమ్మసిల్లి కింద పడిపోయాడు. దీంతో స్దానికులు ఆమెను చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ఇదిలా ఉండగా పిడుగుపాటు ప్రదేశాన్ని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ తదితరులు సందర్శించారు. మేకలు మృతి చెందడం పట్ల విచారాన్ని వ్యక్తం చేశారు. మేకల కాపరి యశోద ఆరోగ్య పరిస్దితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడోద్దు... ధైర్యంగా ఉండాలని కోరారు. బాధిత రైతులు, మేకల కాపరిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కేవోసీలో బొగ్గు డ్రైవర్ల ,క్లీనర్ల సమ్మె ఏడు సంవత్సరాలుగా పెరగని జీతాలు చర్చలకు పిలిచిన వాయిదా వేసి అసోసియేషన్

<u>టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 21:</u>




టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితల గని బీపీఎల్, నవభారత్ కొత్తగూడెం, ఆర్ సిహెచ్ పీ, టీప్పర్ల ద్వారా బొగ్గు ట్రాన్స్పర్ట్ చేస్తున్నా డ్రైవర్ల వేతనాలు పెంచాలని, పది నెలల క్రింద నోటీస్ ఇచ్చిన వాయిదా పడుతూ వచ్చిందని ట్రేడ్ యూనియన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, అన్నారు. సోమవారం కేవోసీలో టిప్పర్ డ్రైవర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డ్రైవర్ల వేతనాల కోసం సోమవారం యాజమానులే ఆహ్వానించారని, తిరిగి చర్చలకు రాకుండా తాత్సారం చేస్తూ ఈ నెల 28న చర్చలు జరపాలని మాట్లాడడం జరిందని అన్నారు. సోమవారం నుంచి నిరవధికంగా సమ్మెలోని వెళ్తున్నారని అన్నారు. ఇప్పటికైనా టిప్పర్ యాజమానులు అసోసియేషన్ చర్చలకు పిలిచి ఒప్పందం చేయాలని గత పదకొండు నెలుగా ఓపికతో ఎన్నో వాయిదాలు పెట్టినా సమ్మెకు వెళ్లకుండా సామరస్యంగా చర్చలు జరిపి వేతనాలు పెంచుకోవాలన్నారు. యాజమానులు డ్రైవర్ల వేతనాలు పెంచడానికి ముందుకు రావాలని కోరారు. ఈ సమ్మెలో మోటర్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి మధార్, చింటూ. రాజేష్, చంటి, వీరభద్రం, రమేష్, నరసింహరావు, రాజా, సురేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ



<u>కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:</u>

కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలోని శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సోమవారం నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్‌లు, పలకలు, చెక్ మరలు, రబ్బర్లు తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. పాఠశాల సహోపాధ్యాయుడు ధారావత్ మల్సూర్ సామాగ్రిని సొంతంగా కొనుగోలు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పాల్ జ్యోతి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బి.పాల్ జ్యోతి, ఉపాధ్యాయుడు మల్సూర్ మాట్లాడుతూ.... విద్యార్థులు ప్రాథమిక దశ నుండే విద్యారంగంలో రాణించి ముందుకు సాగాలని కోరారు. బావి జీవితాన్ని బంగారుమయం చేసుకోవాలని అన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. విద్యార్థులు సర్కారు బడిని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విద్యను పొంది ముందుకు సాగాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయుడు మల్సూరు సొంత ఖర్చులతో సామాగ్రిని కొనుగోలు చేసి హెచ్‌ఎం పాల్ జ్యోతి చేతుల మీదుగా పంపిణీ చేయడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మండలంలో ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన

### పండుగ కానుకలు పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా చెక్కులు పంపిణీ

*దమ్మపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సోమవారం దమ్మపేట మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ క్రమంలో దసరా దీపావళి కానుకగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన చీరలను మండలంలోని గండుగులపల్లి పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికులకు అండగా నిలబడాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీరలను సిద్ధం చేయించడం జరిగిందని వీటి తయారీకి కొద్దిపాటి ఆలస్యం అయినందున దసరాకు చీరలను అందించలేకపోయామని అన్నారు.





కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని లబ్దిదారులకు 4వ విడత మంజూరి కాబడిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మండలంలోని సుధాపలి ,, పట్వారిగూడెం, పార్కెలగండి, చిల్లగుంపు, పెద్దగొల్లగూడెం, చిన్నగొల్లగూడెం, మల్కారం, దమ్మపేట, మందలపల్లి, అల్లిపల్లి, వడ్లగూడెం, ముష్టిబండ, గట్టుగూడెం, మొద్దులగూడెం, నాచారం, నాగుపల్లి, లింగాలపల్లి, జమేదారు బంజర గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నేరుగా లబ్దిదారుల గృహాలకు వెళ్ళి చెక్కులను అందజేశారు. ఈక్రమంలో వారిని ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలపై వెంట ఉన్న అధికారులకు సూచనలు చేశారు. ఈ క్రమంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురిని జారె పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించేలా కృషిచేస్తానని అన్నారు. చిన్నగొల్లగూడెంలో జోనుబోయిన మల్లయ్య కాలుకి ఇన్ఫెక్షన్ కారణంగా కాలు తొలగించడంతో పరిశీలించిన జారె కృత్రిమ కాలు ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి సత్తుపల్లి లయన్స్‌క్లబ్ ఆర్థిక సహాయం

*సత్తుపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*

సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెడిసిన్‌లో ఎంబిబిఎస్ సీటు సాధించిన ఓ నిరుపేద విద్యార్థికి చదువుకు ఆటంకం రాకుండా కొనసాగించేందుకు అర్థిక సహాయంగా రూ. 32 వేలను సోమవారం అందజేయడం జరిగింది. పట్టణంలోని గుడిపాడుకు చెందిన శివ భార్గవి అనే విద్యార్థి ఎంబిబిఎస్‌లో మెరిట్ మార్కులు పొంది హైదరాబాదులోని మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. హాస్టల్‌లో ఉంటూ కళాశాలలో చదువు కొనసాగించేందుకు హాస్టల్ ఫీజు కట్టుకునేందుకు ఆ విద్యార్థిది నిరుపేద కుటుంబం కావడంతో లయన్స్ క్లబ్‌ను ఆశ్రయించగా విద్యార్థి అసవరం గుర్తించిన వారు తమ వంతు సహాయంగా శివ భార్గవికి రూ. 32 వేలు ఆర్థిక సాయం అందజేశారు. విద్యార్థికి ఆరిక్ధ సాయం అందజేసిన వారిలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు



పెనుగొండ రమేష్, డిస్ట్రిక్ గెట్ కో-ఆర్డినేటర్ గండ్ర సోమిరెడ్డి, సెక్రటరీ ఉమా మహేశ్వరరరెడ్డి, ట్రెజరర్ గోగడ రవి, పిడిజి ధార కృష్ణారావు, జక్కం ప్రసాద్, జివి లింగారెడ్డి, తోట రమేష్, దొడ్డ కృష్ణయ్య, కొత్తూరు రాజు, ఎంఎస్ ఎన్వి. రమణ, సిహెచ్. శివాజీ, సిహెచ్. అప్పారావు, మాధురి మధు, డాక్టర్ పెద్దిరాజులు ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి శివ భార్గవి చదువుకునేందుకు తన పరిస్థితిని గమనించి ఆర్థిక సహాయం అందించిన లయన్స్‌క్లబ్ మెంబర్స్‌కు విద్యార్థి, ఆమె తల్లిదండ్రులు ప్రతి ఒక్కరిక పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

# ఎమ్మెల్యే సహకారంతో పివి. కాలనీలో అభివృద్ధి పనులు

### కృతజ్ఞతలు తెలియజేసిన ఐఎన్‌టియుసి నాయకులు

*సత్తుపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోని జవహర్ నగర్ నుండి సింగరేణి పీవి కాలనీలో కెనాల్ వద్ద రోడ్డు మరియు తామర చెరువు నుండి కాకర్లపల్లికి వెళ్లే దారి వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌కు ఐఎన్‌టియుసి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రోడ్డు విషయమై పలు మార్లు పివిఎన్ కాలనీ వసులు మరియు సింగరేణి ఉద్యోగులు ఎమ్మెల్యే డా. రాఘమయి దృష్టికి పలు మార్లు తీసుకెళ్లడం జరిగిందని ఈ మేరకు ఆమె స్పందించి సంబంధిత అధికాకరులతో చర్చించి రోడ్డు నిర్మాణానికి కృషి



చేశారని ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి నాయకులు యూనియన్ తరుపున ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయాంనద్‌కు హృదయ పూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్, ఐఎన్‌టియుసి సీనియర్ నాయకులు చెన్నకేశ్వరరావు, రామారావు జేవీఆర్‌ఓసి (ఫిట్ సెక్రటరీ), బాలాజీ కిష్టారం ఓసీ (ఫిట్ సెక్రటరీ), నాగేశ్వరావు (ఫిట్ సెక్రటరీ జేవీఆర్ సిహెచ్‌పి), అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, ఐవి రెడ్డి, సురేష్, రషీద్, తిరుమలరావు, రమేష్, సుందర్, రవి బాబు, అన్వర్‌జాని, నరేందర్, పొట్టి కిరణ్, కొమరయ్య, నాగేందర్, మోసిన్, చెరకు రాజు, సుదర్శన్, దసారి శ్రీనివాస్, శ్రీధర్, సుధాకర్, రాజేందర్, లింగమూర్తి తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

*నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

గువ్వలగూడెం క్రాస్‌రోడ్డు వద్ద సోమవారం వేగంగా వస్తున్న ఆటో మోటార్‌బైక్‌ను బలంగా డీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలైనాయి. ఈ ప్రమాదంకు కారణమైన ఆటో డ్రైవర్ ఆటోతో ఉడాయించాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇరువురిని అంబులెన్స్ వాహనంలో వైద్యం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు స్దానికులు తరలించారు. నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ఘనంగా షిర్డీసాయిబాబ విగ్రహ ఆవిష్కరణ



*దమ్మపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థాన ఆలయ ప్రాంగణంలో సోమవారం శిరిడి



సాయిబాబ నూతన విగ్రహ ప్రతిష్ఠ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకలో పాల్గొన్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తననుండి సహకారం ఉంటుందని కమిటీ బాధ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది, భక్తులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌ల కొవ్వొత్తుల ప్రదర్శన



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

పోలీస్ అమర వీరుల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీస్ అమర వీరులను గుర్తు చేసుకుంటూ వారు కొవ్వొత్తులు వెలిగించి వారికి నివాళి అర్పించారు. సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన వీధిలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యయాతిరాజు, అదనపు ఎస్ఐ శివరామకృష్ణ, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా పోలీసులు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

*నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి పోలీసు స్టేషన్ నందు సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులకు సానిక ఎస్సై, పోలీసు సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్, హెడ్‌కానిస్టేబుల్స్ సీతారాములు, హనుమంతరావు, లక్ష్మి, పలువురు కానిస్టేబుల్స్, హోంగార్డ్‌లు పాల్గొన్నారు.

# రూ. 2కోట్ల నిధులతో రెండున్నర కిలోమీటర్ల బీటీ రోడ్డు

**బీటీ రోడ్డు నిర్మాణం కోసం కొన్ని సంవత్సరాల నరీక్షణకు వినోత్ నాయక్ కృషితో మోక్షం**

**బీటీ రోడ్డు మంజూరు కోసం వినోద్ నాయక్ కృషి అభినందనీయం...**

**తన కోరిక తీర్చిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు ప్రత్యేక అభినందనలు**

*కారేపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం సూర్యతండా గ్రామ పంచాయితీ పరిధిలో గల రెండున్నర కిలోమీటర్ల మట్టి రోడ్డుకు రూ. 2కోట్ల నిధులతో మోక్షం కలిగింది. సింగరేణి మండల పరిధిలోని రావోజీతండా వయాసూర్యతండా మీదుగా అప్పాయిగూడెం వెళ్ళే సుమారు రెండున్నర కిలోమీటరన్ల మట్టి రోడ్డు బీటీ రోడ్డుగా



మారనుంది. ఈ రోడ్డు నిర్మాణం కోసం గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నోసార్లు వినతులు సమర్పించిన పట్టించుకోలేదని అట్టి సమస్యను సూర్యతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చందావత్ వినోద్ ఈ రోడ్డు మీదుగా అనునిత్యం వందల సంఖ్యలలో వాహనాలపై ప్రయాణించే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని గ్రహించి ఏలాగైనా ఈ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలనే దృఢ సంకల్పంతో వైరా శాసన సభ్యులు రాంధాస్ నాయక్‌కు వినతిపత్రాన్ని అందించి రోడ్డు మంజూరు అవ్వడానికి తన శక్తి వంచన కృషి చేసి ఈ రోడ్డు మార్గాల ద్వారా ప్రయాణించే ప్రయాణీకుల కష్టాన్ని బీటీ రోడ్డుగా మార్చి వారి కష్టాలను తొలగించారు. బీట్ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళి మంజూరు అయ్యే విధంగా చేసిన వినోద్ నాయక్‌కు గ్రామస్తులు, గ్రామ పెద్దలు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ.... వర్షాకాలం సమయంలో బురదమయంగా మారుతున్న ఈ రోడ్లపై ప్రయాణించే ప్రయాణీకుల కష్టాలను చూసి బీటీ రోడ్డుగా మార్చాలని దృఢ సంకల్పంతో శాసన సభ్యులు రాందాస్ నాయక్ దృష్టికి తీసుకువెళ్ళగానే ప్రయాణీకుల కష్టాలను చూసి మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దేవాదాయ శాఖ పర్యవేక్షణలోనే ఆదాయ, వ్యయాల నియంత్రణ

**2006లోని 8ఎకరాల 20కుంటల భూమి ఎండోమెంట్‌కు బదిలి**

**ఏలాంటి అపోహలకు తావు లేదు....**

**తప్పుడు ప్రచారాలపై తీవ్ర ఖండన**

**ముగిసిన జాతర ఆదాయం లెక్కింపు**

**ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి**

*కారేపల్లి,అక్టోబర్ 21, ప్రభాతవార్త :*

ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయితీ కోట మైసమ్మ దేవాలయానికి సంబంధించి 2006సంవత్సరంలో 8ఎకరాల 20కుంటల భూమిని ఎండోమెంట్‌కు బదిలీ చేశామని దేవాదాయ శాఖ పర్యవేక్షణలోని ఆదాయ, వ్యయాల నియంత్రణ ఉంటుందని, ఏలాంటి అపోహాలకు తావు లేదని, తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు సోమవారం పేర్కొన్నారు. కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో విలేఖరులతో మాట్లాడుతూ.... చట్టం గురించి ఆస్తులపై సరైన సమాచారం తెలుసుకోకుండా కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆక్షేపిస్తున్నట్లు తెలిపారు. ఎండోమెంట్ సిబ్బంది మండల అధికారులు గ్రామ సర్పంచ్ పెద్దల సమక్షంలోనే 8ఎకరాలు 20గుంటలు ఆలయ ప్రాంగణంతో సహా అప్పగించినట్లు తెలిపారు. దసరా మిగతి సమయంలో దుకాణాల వేలం పాటలు వాహన పూజలు మొత్తం దేవస్థానానికి చెందుతుందని తెలిపారు. వీటి ద్వారా సమకూరి పైకం పూర్తిగా



బ్యాంకులోనే జమ చేయడం జరుగుతుందన్నారు. ఆదాయ, వ్యయాలకు సంబందించి దేవాదాయ శాఖ ఈవో పర్యవేక్షణంలోనే ఉంటుందన్నారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ అనుమతితోనే జమ ఖర్చులు నిర్వహిస్తారన్నారు. ఎండోమెంట్ ఈవోకే వీటిపై పూర్తి అధికారులు ఉంటాయన్నారు. చైర్మన్ అయినా స్వతహాగా ఏలాంటి అధికారులు ఉండవని తెలిపారు. దేవస్ధానానికి అప్పగించిన స్ధలంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న వివిధ సత్రాలు కళ్యాణ మండపం ఫంక్షన్ హాలు ద్వారా వచ్చే ఆదాయం సంబంధిత బ్యాంకులో ఈవో చే డిపాజిట్ చేయబడుతుందన్నారు. అదే విధంగా వివిధ కిరాయిల ద్వారా గత సంవత్సరం రూ. 4లక్షల 58వేల 200లు రాగా ఈ సంవత్సరం రూ. 4లక్షల 75వేల 900లు వచ్చినట్లు తెలిపారు. దేవాలయ స్ధలంలో నిలిపిన వాహనాల పూజల ద్వారా గత సంవత్సరం రూ. 3లక్షల 60వేల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ సంవత్సరం రూ. 3లక్షల 74వేల 100లు రాగా బ్యాంకులోనే జమ చేసినట్లు తెలిపారు. ఆలయ పరిసరాల్లో సత్రాలు ఫంక్షన్ ద్వారా ఫంక్షన్ హాల్ ద్వారా గత సంవత్సరం రూ. 3లక్షల 15వేల 300లు జమ కాగా ఈ సంవత్సరం 6నెలల వ్యవధిలో రూ. 1లక్ష 81వవేల 800లు బ్యాంకులో జమ చేసినట్లు తెలిపారు. ట్రస్ట్ చైర్మన్‌కు ఆదాయ వ్యయాలకు సంబ:దించి ఎటువంటి లావాదేవీలు చేసే అధికారం ఉండదన్నారు. ఆలయ బోర్డు చైర్మన్ కమిటీ సభ్యులు నియమించుటకు 30 బై 87 ద్వారానే చట్ట ప్రకారం నియామకం జరుగుతుందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా తమ వంతు సహాకారం పూర్తిగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎండోమెంట్ ఈవో కొండ కింది వేణుగోపాలచార్యులు, జూనియర్ అసిస్టెంట్ లలిత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

– ముగిసిన జాతర ఆదాయ లెక్కింపు

మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కోటమైసమ్మ అమ్మవారి ఆలయంలో దసరా సందర్భంగా నిర్వహించే జాతర సోమవారంతో ముగిసింది. దీనికి సంబందిందిన 2వ దఫా హుండీలు ఇతర ఆదాయాలను ఆలయ చైర్మన్ పర్సా పట్టాబి రామారావు, దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి కొండ కింది వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. గత సంవత్సరం జాతర ఆదాయం రూ. 26,26,737లు రాగా ఈ సంవత్సరం రూ. 27,17,949లు సమకూరింది. వేలం హక్కుల ద్వారా ఆదాయం తగ్గగా ఇతర ఆదాయాలు స్వల్పంగా పెరగడంతో మొత్తంగా ఈ సంవత్సరం జాతర ఆదాయం రూ. 91,212లు పెరిగినట్లు పేర్కొన్నారు.

# ఐద్వా సభలకు తరలిన మండల మహిళా సంఘం

*కారేపల్లి,అక్టోబర్ 21, ప్రభాతవార్త :*

కొత్తగూడెం పట్టణంలో జరిగే ఐద్వా నాలుగో మహాసభలకు సింగరేణి మండలం నుండి సోమవారం భారీగా తరలివెళ్ళారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుండి మహిళా సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరగా ఐద్వా జిల్లా కమిటటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో



మహిళల మీద జరుగుతున్న హింస వేధింపులు కేంద్ర ప్రభుత్వ మనువాద భావాజాలానికి వ్యతిరేకంగా పోరాటాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ పోరాటాల నిమిత్తం భవిష్యత్ కార్యాచరణపై ఒక ప్రణాళికను రూపొందించుకునే అవకాశం ఈ మహాసభలలో ఉందని (ఐద్వా) అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకురాలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు సురబాక ధనమ్మ, మేకల స్వరూప, ఐద్వా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పోరేషన్ ఈడిగా టి.వెంకటేశ్వర్లు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్సీ కార్పోరేషన్ కార్య నిర్వాహక అధికారి (ఈడి) గా టి.వెంకటే శ్వర్లు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్బ ంగా జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు.





## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## పలు శుభకార్యాలలో కాంగ్రెస్ నాయకులు



*కారేపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*

కారేపల్లిలో జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొని చిన్నారులను నూతన వధూవరులను ఆశీర్వధించారు. నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి టోనీ గ్రామానికి చెందినుడతల వినయ్, సంధ్యల కూతురు వేదాన్షి అన్న ప్రసన్న వేడుకకు హాజరై చిన్నాంరిని ఆశీర్వదించారు. గంగరబోయిన వెంకన్న కూతురు చైతన్య వీరన్నల కుమార్తె మోక్షిత ఉయ్యాల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం భరత్‌నగర్ కాలనీకి చెందిన మద్దెల సాయి, కొత్తగూడెంలో జరిగే వివాహం మేదరి టోనీ హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్దానికులతో పాటు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి స్దలం అక్రమణపై వినతి





*కారేపల్లి,అక్టోబర్ 21, ప్రభాతవార్త :*

భర్త చనిపోయి పుట్టెడఉప దుఖఃలో ఉండి తలిన్ల నివాసంలో జీవనం సాగిస్తున్న సమయంలో అదును చూసుకొని తన ఇంటి స్దలాన్ని అప్పగించాలని కోరుతూ పోలంపల్లికి చెందిన మహిళ సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళ మోకాళ్ళ సమ్మక్క మాట్లాడుతూ.. పోలంపల్లి గ్రామంలో తన మామ అయిన మోకాళ్ళ నర్సయ్య బుచ్చయ్యలకు 1986సంవత్సరంలో ప్రభుత్వం ఇంటి స్దలాన్ని అందజేసిందన్నారు. 2007 సంవత్సరంలో ఇందిరమ్మ ఇలున్ల సైతం మంజరైందని 2015సంవత్సరంలో ఆరోగ్య కారణాల రీత్యా భర్త అశోక్ మృతి చెందాడన్నారు. భర్త మృతి చెందిన సంవత్సరానికి మామ నర్సయ్య సైతం మృతి చెందాడని ఈ క్రమంలో పోలంపల్లి గ్రామంలోని ఉంటున్న తల్లి ఇంటికి వెళ్ళారన్నారు. ఇదే అదునుగా భావించి ఇంటి పక్కన ఉన్న మల్లీశ్వరి అనే మహిళ తన ఇంటి స్దలాన్ని మొత్తం ఆక్రమించుకుందన్నారు. ఇంటి స్దలానికి సంబంధించిన ప్రభుత్వం అందజేసిన పట్టా, పంచాయితీ రికార్డు , ఇందిరమనమ ఇల్లు మంజూరి పత్రం పంచాయితీకి చెల్లించిన పన్నులు అన్ని ఆధారాలు ఉన్నాయని, అయినా తన స్దలాన్ని ఆక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోయారు. అధికారులు స్పందించచి గ్రామంలో విచారించి తన ఇంటి స్దలాన్ని తనకు అప్పగించాలని కోరారు. దీనికి సంబంధించిన వినతిపత్రాన్ని ప్రజావాణిలో అధికారులకు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు పాల్గొన్నారు.

## ఎల్ఓసీలను అందచేసిన కొమ్మూరి

*జనగామ టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :*

జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి రూ.2.25లోల విలువైన ఎల్ఓసీలను బాధితులకు అందచేశారు. ఈసందర్భంగా నర్మెట మండలం ఇప్పలగడ్డకు చెందిన బి.నారాయణకు రూ.1.50లక్షలు అందచేగా, అదే మండలంలోని సోలిపురం గ్రామానికిచెందిన టి.బాలరాజుకు రూ.75వేల విలువైన ఎల్ఓసిని అందచేశారు.

## గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ ప్రారంభం



*కల్లూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని గ్రామ పంచాయితీలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ముచ్చవరం శివారు విశ్వనాధపురం రైతు వేదికనందు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సహాయక ఇంజనీర్ జయలక్ష్మి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గ్రామ పంచాయితీల్లో మోటార్ మరమ్మత్తులు, పైప్‌లైన్ మరమ్మత్తులు, పంపు మరమ్మత్తులు, చేతి పంపుల నిర్వహణ, నీటినాణ్యత, పైప్‌లైన్ మరమ్మత్తులపై ఈ శిక్షణా కార్యక్రమాన్ని నాలుగు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈ రమేష్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు, పంపు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే దుమ్ముతో ఇబ్బందులు పడుతున్న పెద్దకోరుకొండి గ్రామస్థులు



*కల్లూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన ప్రజలు గ్రీన్ ఫీల్డ్ హైవే వాహనాల దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సోమవారం ప్రజావాణిలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. సమస్యపై ప్రత్యేకమైన శ్రద్ద వహించి చర్యలు తీసుకోవాలని పెద్దకోరుకొండి జిల్లా మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షులు మర్సకట్ల బాలరాజు ఆధ్వర్యంలో ప్రజలు వినతిపత్రం ద్వారా ప్రజావాణిలో మొరపెట్టుకున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వాటర్ క్యూరింగ్ చేయడం లేదని, రోడ్డు కూడా శిథిలమై వాహనాల రాకపోకలు, ప్రయాణీకుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని సమస్య పరిష్కారం కాని దశలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. అలాగే ప్రజావాణిలో ఎర్రబోయినపల్లి గ్రామంలో రెవన్యూ సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ క్రమేపి ప్రజావాణిపై ఆదరణ రోజుకి తగ్గిపోతుందని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఐదు లోపు మాత్రమే దరఖాస్తులు వస్తున్నాయని, ప్రజలు ప్రజావాణిని ఉపయోగించుకోవడంలో ముందుకు రావడం లేదని తహశీల్దార్ తెలిపారు.

## ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకున్న మౌలాలి టీచర్



*కల్లూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎండి. మౌలాలి ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకున్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఫలితాలకు విశేషమైన కృషి చేస్తున్న మౌలాలికి అతని ప్రతిభను గుర్తించి సోమవారం బిర్లా ప్లానిటోరియంలో శారద ఎడ్యుకేషనల్ ట్రస్ట్, స్కై లైఫ్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ అవార్డును ఆ సంస్థ చైర్మన్ కె. మనోహర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మౌలాలిను మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మండల ప్రముఖులు, పేరువంచ గ్రామ ప్రముఖులు అభినందించారు.

## శీలం నాగిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి



*తల్లాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రామానుజవరం గ్రామ మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి తండ్రి నాగిరెడ్డి ఇటీవల మృతిచెందగా ఆయన చిత్రపటానికి ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మరణానికి గల కారణాలను



కోటారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోటారెడ్డి కుటుంబ యోగ క్షేమాలను కూడా ఎంపి అడిగి తెలుసుకున్నారు. పంచాయితీ అభివృద్ధికి స్వంత నిధులే లక్షల్లో ఖర్చుచేశారని అక్కడి నాయకులు ఎంపికి వివరించారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తూము వీరభద్రరావు, పాశంగులపాటి లక్ష్మీనారాయణ, తూము వెంకట నారాయణ, దొడ్డా శ్రీను, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, అనుమోలు బుద్దిసాగర్, దుండేటి కేశవరెడ్డి, షేక్ యాకూబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు దినచర్య రిజిస్టర్ల పంపిణి



*తల్లాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు ఐదు సంవత్సరాలకు సరిపోను ఆశా కార్యకర్తల దినచర్య రిజిస్టర్లను వైద్యాధికారి డాక్టర్ మనోహర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఎప్పటికప్పుడు తాము చేసే నమోదులను ఈ రిజిస్టర్‌లో పూర్తి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు భాస్కర్, కొత్తా పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ, ఝాన్సీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జేఎంఈటిలకు ప్రమోషన్స్‌కు మోక్షం ఎప్పుడూ..!

*భూపాలపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

2016లో అపాయింట్ అయిన జేఎంఈటిలకు వారి యొక్క ట్రెనింగ్ పీరియడ్ ముగిసిన ఇప్పటికీ కూడా ఓవర్మెన్ ప్రమోషన్‌లు ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని వెంటనే ప్రమోషన్‌లు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేస్తున్న భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య సోమవారం ప్రకటించారు. సంస్థలో ఓవర్‌మెన్ ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని నింపకుండా ఇంకా జెఎంఈటీలు గానే పని చేస్తుండడంతో ఒకరోజు ఓవర్మెన్‌గా వెళ్లడం జరుగుతుందని అదే ప్రమోషన్ ఇచ్చినట్లయితే ఓవర్మెన్‌గా ఒకే పనికి వెళ్తామని సంస్థకు సైతం కొత్తవారు వస్తుండడంతో వారికి మార్గదర్శకులుగా కూడా పని చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. సమయానికి వచ్చే ప్రమోషన్‌లు ఇవ్వకుండా ఆలస్యం చేయడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని, భవిష్యత్‌లో సైతం వాళ్ల పీరియడ్ ముగియగానే ఓవర్‌మెన్‌లకు ప్రమోషన్ ఇవ్వాలని, ఇలాంటి విషయాలపై గెలిచిన సంఘాలు స్ట్రక్చర్ సమావేశాలను ఉపయోగించుకోవాల్సి ఉండగా వాటిపై దృష్టి పెట్టడం లేదన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## లంకాసాగర్ పీహెచ్‌సికు బెడ్ వితరణ



*పెనుబల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని యడ్ల బంజర్ గ్రామానికి చెందిన యడ్ల హర్షిత జన్మదినం సందర్భంగా తన తల్లి పద్మశ్రీ జ్ఞాపకార్థం లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేకంగా రూ. 20 వేల విలువైన బెడ్‌ను మెడికల్ ఆఫీసర్ చింతా కిరణ్‌కుమార్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజలకు ఉపయోగపడే బెడ్‌ను అందజేయడం అభినందనీయం అని, ప్రతి ఒక్కరు ఇదే స్ఫూర్తిగా సహాయం అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా హర్షిత కుటుంబ సభ్యులను వైద్య సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య, యడ్ల వెంకటేశ్వరరావు, యడ్ల నరసింహారావు, బన్నే భద్రయ్య, వనమా సాయి, యడ్ల సుమంత్, రామిశెట్టి మనోహర్ నాయుడు, వైద్య సిబ్బంది నాగేశ్వరరావు, పోలమ్మ, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు స్థలాలు ఇవ్వడం అభినందనీయం

**- ఎమ్మెల్యే మట్టా రాగయయి**



*తల్లాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు గ్రామస్థులు స్థలాలు ఇవ్వడం అభినందనీయం అని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కొనియాడారు. మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో రూ. 20



లక్షల వ్యయంతో నిర్మించిన బిసిల సంక్షేమ వనాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న గ్రామంలో బీసీల సంక్షేమం కోసం భవనాన్ని నిర్మించడం అభినందనీయం అని, ప్రభుత్వం కూడా ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీత వేస్తుందని గుర్తు చేశారు. గ్రామస్థులు భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, రాయల రాము, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, వేమిశెట్టి నాగన్న, అనిల్, అమర్లపూడి చింటు, కేతేపల్లి భాస్కరరావు, తాళ్ళ జోసెఫ్, మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థల దాతను ఘనంగా సన్మానించారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన డీఏఎంవో రవికుమార్

**పరీక్షలలో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా స్థాయిని అంచనా వేయాలని సూచన**

*కూసుమంచి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త)*





విద్యార్థులకు ఒక పరీక్ష ముగిసిన తరువాత, పాఠశాలలోనే ఉంచి మరుసటి పరీక్షకు సిద్ధం చేయాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గోరీలపాడుతండా, మండల పరిషత్ పాఠశాల, పెరికసింగారం పాఠశాలలను ఎంఈవో రాయల వీరస్వామితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఏఎంవో ఆయా పాఠశాలల్లో జరుగుతున్న సమ్మెటివ్ అసెస్‌మెంట్ 1 నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్ష ముగిసిన తరువాత విద్యార్థులను పాఠశాలలోనే ఉంచి మరుసటి పరీక్షకు సంబంధించిన సబ్జెక్టుకు సిద్ధం చేయాలని కోరారు. సమాధాన పత్రములను నిర్దేశించిన సమయంలోపు మూల్యాంకనం చేసి, మార్కులను ఆన్‌లైన్‌లో, రికార్డులలో నమోదు చేయాలని సూచించారు. పరీక్షలలో విద్యార్థుల స్థాయిని అంచనా వేసి తదనుగుణంగా వెనకబడిన విద్యార్థుల ప్రగతికి పాఠశాల స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలలో ఆయన ఎంఈవోతో కలిసి విద్యార్థుల ప్రగతిని, నోట్ పుస్తకాలను, అభ్యాస పుస్తకములను తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనంను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు....

*కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

తెలంగాణ సర్కారు పోలీసుల ద్వారా ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఎంత మాత్రం ఆపలేరని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలభాయ్ సోమవారం అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా జనాభా కలిగిన లంబాడిలకు మంత్రి పదవి ఇవ్వాలని, లంబాడీల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు లంబాడాలను చిన్నచూపు చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం కోసం లంబాడీల కృషి ఎంతగానో ఉందన్నారు. తెలంగాణ గిరిజన విద్యార్థి సంఘం, లంబాడీ హక్కుల పోరాట సమితి సంఘాలు కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముందు నిరసన నిర్వహిస్తున్నటుల్ల తెలుసుకున్న పోలీసులు ముందస్తు అరెస్టులను చేపట్టారు.ఈ క్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీరా సుశీలభాయ్, ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు ధారావత్ జ్యోతిభాయి, ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జీ తేజావత్ రాందాస్‌నాయక్, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు మాన్‌సింగ్ నాయక్‌లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటికి బయలుదేరుతున్న క్రమంలో ముందస్తుగా కామేపల్లిలో ఎస్సై బి.సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వారిని ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలా ముందస్తు అరెస్టుల వల్ల ఉద్యమాన్ని ఆపలేరని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో జిల్లాలో,మండలాలో అరెస్ట్ అయిన లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులను,గిరిజన విద్యార్థి సంఘం నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమతి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలభాయ్, ఖమ్మం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ధరావత్ జ్యోతిభాయ్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తేజావత్ రాందాస్ నాయక్, ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జీ తేజావత్ స్వాతిభాయ్, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు మాన్‌సింగ్ నాయక్‌లను పాల్గొన్నారు.

# ఏ.టి.సి. కోర్సుల అడ్మిషన్లకు అక్టోబర్ 30 తుది గడువు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



ఖమ్మంజిల్లాలోని ఐటిఐలలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు అక్టోబర్ 30 తేది గడువు అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లను ప్రారంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరూ 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా ఉంటాయని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలోని ఏటిసి అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30 చివరి తేది అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏటిసి కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుప్యాక్చరింగ్ టెక్నిషియన్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్),అడ్వాన్సుడ్ సిఎన్‌సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సుల్లో సీట్లు ఉన్నాయని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల్లో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం ఐటిఐ.తెలంగాణ.ఇన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవతరగతి మెమో, బోనఫైడ్, సర్టిఫికెట్, కుల దృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని ఇతర వివరాలకు ఫోన్ నెంబర్. 9100852344, 7095739332లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వామ్మో... తోగ్గూడెం క్వారీలా... మేం వెళ్లలేం..

**పాల్వంచ, అక్టోబర్ 21 – ప్రభాతవార్త:**

"తోగ్గూడెం మైనింగ్ మాఫియా కొంత పుంతలు తొక్కుతున్నట్లుగా పలు విషయాలను బట్టి అర్థమవుతోంది... నిన్న మొన్నటి వరకు అక్రమంగా, అనధికారికంగా తవ్వకొని సొమ్ము చేసుకుంటున్న క్వారీల నిర్వాహకులు ఇప్పుడు కొత్తగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు కూడా తెలుస్తోంది. క్వారీల పరిశీలనకు ఒంటరికి వెళ్లాలంటే అధికారులు భయపడుతున్నట్లు తెలుస్తోంది. అసలే క్వారీల ప్రాంతం కాస్త అటు ఇటు అయినా ఇక క్షేమంగా వస్తామన్న గ్యారెంటీ కూడా లేదు... అంటూ అధికారులు భయపడుతున్నట్లు స్పష్టమవుతోంది. ఏంటి.. తోగ్గూడెం క్వారీలకు వెళ్లాలా... అక్కడికి వెళ్లి పరిశీలన చేయాలి... అక్కడ క్వారీల నిర్వాహకులకు సూచనలు చేయాలా... అసలు తోగ్గూడెం క్వారీలకు వెళ్లమని చెప్పడం ఏంటి.. వామ్మో.. తోగ్గూడెం క్వారీలకు మేం వెళ్లమని.. తమతో పాటు పోలీసులు ఉంటే వెళ్లి రావొచ్చని మైనింగ్ అధికారులు పలు సందర్భాల్లో చెప్పినట్లు తెలుస్తోంది." తోగ్గూడెం మైనింగ్ మాఫియా ఎంతకైనా తెగిస్తుందంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. అదే మాట ఇప్పుడు మైనింగ్ అధికారులు, సిబ్బంది నోట కూడా రానేవచ్చిందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. తమకు అడ్డొస్తే ఎవరినైనా సరే లెక్కచేయమంటూ వారు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు కూడా అవగతమవుతోంది. క్వారీల నిర్వహణ కోసం అసలు వారు ఏ పనిచేయడానికి కూడా వెనుకాడబోరని పలువురు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

**– బకాయిలు ఉన్నా కానీ సజావుగా విద్యుత్ సరఫరా...**

క్వారీల నిర్వాహకులు బకాయిలు ఉన్నా కానీ పవర్ సరఫరా మాత్రం సజావుగానే జరుగుతోంది. అయితే సంబంధిత మైనింగ్ అధికారులు విద్యుత్‌శాఖకు రెండు సార్లు లేఖలు రాసి తోగ్గూడెం క్వారీలకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని చెప్పినా కానీ విద్యుత్ అధికారులు వారి మాటలు పెడచెవిన పెట్టారు. విద్యుత్ సరఫరాను ఆపకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తూనే ఉన్నారు. అయితే క్వారీల నిర్వాహకులు విద్యుత్ అధికారులకు అధిక మొత్తంలో సొమ్ములు ముట్టజెప్పడం వల్లనే ఉన్నతాధికారులు కూడా పవర్ కట్ చేయకుండా వారు కూడా సహాయ సహకారాలు అందిస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. అదే గృహ వినియోగదారుడు రెండు మూడు నెలలు విద్యుత్ బిల్లులు కట్టకపోతే కేవలం రూ.వెయ్యి, రూ.2 వేలకు కూడా పవర్ కట్ చేసి ఇబ్బందులకు గురి చేసే సిబ్బంది క్వారీలకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని స్వయంగా మైనింగ్ అధికారులే కోరినా కానీ వారి మాటను కాదని విద్యుత్‌ను అందించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**– అక్కడ ఏం జరిగినా ఎవరికీ తెలియదు..**

తోగ్గూడెం క్వారీల్లో అసలు ఏం జరిగినా కానీ ఆ విషయాలు బయటికి రావడం లేదు. క్వారీల వద్ద ఎలాంటి సంఘటనలు జరిగినా కానీ ఎవరికీ తెలియడం లేదు. అంటే అక్కడ ఉండే మాఫియా మొత్తం మేనేజ్ చేసుకుంటున్నారని తెలుస్తోంది. ఎందుకంటే క్వారీలో పని ప్రదేశంలో ప్రమాదశాత్తు ఎవరికైనా ఏమైనా జరిగినా కానీ నిలదీసే వారు లేరు. అయితే గతంలో బ్లాస్టింగ్ కోసం బాంబులు అనుమతులు లేకుండా తీసుకొస్తూ క్వారీలో పనిచేసే సిబ్బంది దొరికితే ఛత్తీస్‌గఢ్‌లో జైలులో ఏడాది పాటు ఉంచినట్లు తెలుస్తోంది. అదే విధంగా గతంలో క్వారీలో కూలీలు చనిపోయిన సంఘటనలు కూడా లేకపోలేదు. అయినా కానీ అవేమీ బయటకు రానీయకుండా మాఫియా మొత్తం మెయింటెన్ చేస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. అందుకే క్వారీల వద్దకు ఒంటిరిగా వెళ్లలేమని అధికారులు చెప్తున్నట్లు తెలుస్తోంది.

**– అధికారుల యాక్షన్.. మాఫియా నో రియాక్షన్...**

పాల్వంచలోని తోగ్గూడెం మైనింగ్ మాఫియాకు అంతం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అనేక సంవత్సరాలుగా వందల కోట్ల దోపిడీ జరుగుతోంది. ఇదంతా ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన ధనం. కానీ అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తుంది. అయితే క్వారీలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేస్తున్నారని గతంలో మైనింగ్ శాఖ అధికారులు గుర్తించి రూ.74 కోట్ల జరిమానా విధించారు. అయినా కానీ క్వారీల నిర్వాహకుల్లో మార్పు రావడం లేదు. తోగ్గూడెంలో పరిధికి మించి తవ్వకాలు చేస్తున్నారని గుర్తించిన అధికారులు ఇంత పెద్ద మొత్తంలో జరిమానా విధించినా కానీ అక్రమార్కులు మాత్రం షరా మామూలే అన్నట్లు మరలా తమకు నచ్చిన దిక్కు తవ్వకుంటున్నారు. తమకు మంచి లాభాలు తెచ్చేరాయి ఎటువైపు ఉందో ఆ దిశగా తవ్వకుంటూ వెళ్తున్నారు. అసలు అది ప్రభుత్వ భూమా, లేదా అటవీ భూమా అనేది వారికి అవసరం లేదు. తవ్వకున్న వారికి తవ్వకున్నంతగా అన్నట్లు పోటాపోటీగా తవ్వకుంటున్నారు. ఫారెస్టు భూముల్లో యధేచ్చగా తవ్వకుంటున్నా కానీ ఫారెస్టు, మైనింగ్ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలను పలు అనుమానాలను కలిగిస్తోంది.

**– భయపడుతున్న మైనింగ్ అధికారులు...**

తోగ్గూడెం క్వారీలకు పరిశీలనకు వెళ్లాలంటేనే అధికారులు భయపడుతున్నట్లు తెలుస్తోంది. అనుమతులు లేని తోగ్గూడెం క్వారీలకు విద్యుత్ నిలిపివేయాలని మైనింగ్ అధికారులు కోరినా కానీ విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదు. కింది స్థాయి అధికారుల నుంచి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు మైనింగ్ మాఫియా శాసిస్తున్నట్లు తెలుస్తోంది. ఎంత మంది ఫిర్యాదు చేసినా, ఎన్ని వార్తలు వెలుగులోకి వచ్చినా డోంట్‌కేర్ అంటూ మాఫియా తమ దందాను కొనసాగిస్తూనే ఉన్నారు. తోగ్గూడెం మైనింగ్ మాఫియా వెనుక ఉన్న అదృశ్యం శక్తులు ఎవరంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు., వారు రాష్ట్రస్థాయిలో తమ పలుకుబడిని ఉపయోగించి మైనింగ్ మాఫియాకు వెన్నుదన్నుగా నిలవడంతోనే మాఫియా ఇలా రెచ్చిపోతున్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు. దేశంలోనే మహా మహా మైనింగ్ మాఫియాలకు కూడా చిప్పకూడు తప్పదని, తోగ్గూడెం మైనింగ్ మాఫియా టైం కూడా దగ్గర పడిందని ప్రజలు చెప్పుకుంటున్నారు. వంద గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకు నేలకొరిగినట్లు.. వీరి పరిస్థితి కూడా అలానే ఉండబోతుందని చెప్తున్నారు. ఈ మైనింగ్ మాఫియా హద్దుల్లో అడుగు పెట్టాలంటేనే అధికారులు జంకుతున్నారని, కారణం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**– ఈ విషయంపై కోర్టుకెళ్తాం : పొనిశెట్టి వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి**



తోగ్గూడెం క్వారీల విషయంపై కోర్టుకు వెళ్తాం. అక్కడ అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి, ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది, దీనికి అడ్డుకట్ట వేయాలని గత రెండేళ్ల నుంచి నేను పోరాటం చేస్తున్నాను. అయినా జిల్లా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. తోగ్గూడెం క్వారీల విషయం మైనింగ్ శాఖకు సంబంధించి కింది స్థాయి అధికారుల నుంచి రాష్ట్రస్థాయి అదికారుల దాకా, జిల్లా కలెక్టర్ అందరికీ ఫిర్యాదు చేసినా. ఇక లాభం లేదు. కోర్టు ద్వారానే తేల్చుకుందామని నిర్ణయించుకున్నాను. తాను స్వయంగా మైనింగ్ శాఖలోని రాష్ట్ర ఉన్నతాధికారులను కూడా కలిసి తోగ్గూడెం క్వారీలో జరుగుతున్న అవినీతి అక్రమాల గురించి విన్నవించడం జరిగింది.

**– క్వారీలో బ్లాస్టింగ్‌కు అనుమతుల్లేవ్ : మైనింగ్ ఏడీ దినేష్‌కుమార్**

తోగ్గూడెం క్వారీల్లో బ్లాస్టింగ్ చేయడానికి ఎలాంటి అనుమతులు లేవు. కోట్ల రూపాయలు పెండింగ్‌లు ఉన్నాయి పవర్ కట్ చేయండి, క్వారీలకు విద్యుత్ సరఫరా చేయకండి అంటూ రెండుసార్లు నేనే స్వయంగా లెటర్ కూడా ఇచ్చాను. అయినా కానీ విద్యుత్ అధికారులు పవర్ కట్ చేయలేదు., బ్లాస్టింగ్‌కు అనుమతి లేదని, దీనిపై యాక్షన్ తీసుకోవాలని తహసీల్దార్‌కు, పోలీసులకు కూడా చెప్పాను, నా పరిధిలో ఎవరెవరికి ఇంటిమేషన్ ఇవ్వాలో ఇచ్చాను అయినా కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. క్వారీలకు వెళ్లాలంటే భయమేస్తోంది. ఇక ముచ్చటగా మూడోసారి కూడా అందరికీ లెటర్లు ఇస్తాను. ఎవరూ పట్టించుకోకపోతే కలెక్టర్‌ను కలిసి పరిస్థితి మొత్తం వివరిస్తాను.

# భయానకం సృష్టిస్తున్న కోతులు, విధికుక్కలు

## పట్టించుకోని పంచాయితీ, ఫారెస్ట్ అధికారులు
## చిన్నారుల పై దాడులతో వణికిపోతున్న ప్రజలు
## రోడ్డు ప్రమాదాలకు అడ్డాగా మారుతున్న వైనం

*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 21 ప్రభాతవార్త :*

రోడ్డుపైకి రావాలంటేనే ప్రజలు భయపడుతున్న పరిస్థితి. ఎందుకంటే ఒక వైపు విధికుక్కలు, మరొక ప్రక్కన కోతుల దాడులతో ప్రజలు బెంబేలు ఎత్తుతున్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్ళే వాహనదారులను సైతం విధికుక్కలు భయపెడుతున్నాయంటే ఎంతగా ప్రజలపైకి దాడులు చేస్తున్నాయో ఆలోచించండి. వీటి వలన ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూ కొన్ని కుటుంబాలు వీధినపడుతున్నాయి. మరొక ప్రక్కన ఇంట్లో ఉన్న వారిపై కోతులు నానాబీభత్సం సృష్టిస్తూ నివాసాలలో ఉన్న వారిని సైతం భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గత పదిరోజుల క్రితం అర్బన్ కాలనిలో ఉన్న ఓ మహిళను చేతిపై తీవ్రంగా గాయపరిచి, చేతి కండను సైతం లాక్కెళ్ళిన దుర్ఘటన జరిగింది.వీధి కుక్కలు రోడ్డుపై వెళుతున్న ద్విచక్రవాహనదారులకు అడ్డంగా రావడంతో బైక్‌పై నుండి క్రిందపడి గాయాలపాలవుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరికైతే కాళ్ళూ చేతులు కూడా విరిగి మంచంపాలైన వారు కూడా లేకపోలేదు. ఐనా సరే వీధికుక్కలపై చర్యలు తీసుకునే అధికారం పంచాయితీ వారికి లేకపోవడం దురదృష్టకరం, ఎందుకంటే జంతు ప్రేమికులు వాధన ప్రకారం ఏ మూగ జీవాన్ని కూడా మానవులు చంపకూడదు అనేది వారి వాధన. నిజమే ..కానీ మూగ జీవులు అంటే పశువులు, పక్షులు, సాధు జీవులనే కధా అర్ధం రాలవాలి. కానీ మానవులకు హానీ కలిగించే జీవాలు కోతులు, పాములు, కుక్కలు, పులులు వంటివి జనసంచారం లో సంచరిస్తుంటే వాటివలన ప్రజలకు హాని కలుగుతుంటే వాటి గురించి పట్టించుకునే వారెవరు. ఇటు పంచాయితీ అధికారులకు ఫిర్యాదులు చేస్తే పట్టించుకోరు. మండల పరిషత్ అధికారులు స్పందించరు. అటవీశాఖ వారికి సమాచారం ఇస్తే సంబంధం లేదంటారు. మరెవరు...? ప్రజలకు ప్రాణాలపై రక్షణ కలిగించేది...? అంటూ కొందరు బాదితులు ఆవేధన చెందుతున్నారు. ప్రజలకు ప్రాణ హాని తలపెట్టనంతవరకు ఏ జీవిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పుగా భావించే మన చట్టాలు, హాని కలిగించేవిగా ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదన్నది ప్రజల ప్రశ్నగా మిగిలింది. మానవజాతికి చెందిన వారైనా మరొకరిపై చట్టవిరుద్ధంగా దాడులు చేసినప్పుడు అందుకు సంబంధించిన శాఖ వారు చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నప్పుడు, జంతువుల వలన హాని కలుగుతున్నదంటూ ప్రజలు ఫిర్యాదులు చేస్తే ఏ శాఖ వారు కూడా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు భావిస్తున్నారు. గతంలో పంచాయితీ అధికారులు కొందరు, గ్రామస్థుల సహకారంతో కోతులను పట్టించి, వాటిని దూరంగా ఉన్న అడవులలో వదిలిరావడం ఎన్నో సార్లు ప్రజలు గమనించారు. అలాగే విధికుక్కలను కూడా గతంలో పంచాయితీ వారు పట్టుకొని దూరంగా అడవులలో జనసంచారం లేని ప్రదేశాలలో వదిలి వచ్చిన పరిస్థితి ఉంది. కానీ ప్రస్తుత రోజుల్లో వీటిపై దృష్టిసారించే అధికారులే కరువయ్యారని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మరి వీటి సంగతి పట్టించుకునే వారెవరు...? ప్రజలకు ప్రాణరక్షణ కల్పించేది ఎవరు....? ఎవరు ఎలా పోతే ఏముంది.. మాకు వచ్చే జీతం ఆగుతుందా...? ఉద్యోగాలేమైనా పోతాయా...? అనే ధీమాలో అధికారులు ఉన్నారనుకునే పరిస్థితిని ప్రజలు అంచనా వేసుకోకముందే సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వచ్చి ప్రజాసమస్యలపై దృష్టిసారించాలని ప్రజలు , ప్రజా ప్రతినిధులు, యువత, పాఠశాల విద్యార్ధులు, మహిళలు కోరుతున్నారు. లేదంటే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే స్పందిస్తారా...? అంటూ ప్రశ్నిస్తున్నారు.

విసర్జాలతో పొంచి ఉన్న పెనుప్రమాదం :....................

కోతులు, కుక్కలు, పందులు వంటి జంతువులు విసర్జించే విసర్జాలతో మానవ జీవితానికి పెను ప్రమాదం పొంచి ఉందని కొందరు నిపుణులు అనేక సోషల్‌మీడియా మాధ్యమాల ద్వారా ప్రసారాలు చేస్తున్నటికి వీటిపై వీటిపైన అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు ఆవేధన చెందుతున్నారు. సహజంగా పెంపుడు జంతువులనైతే పెంపకం దారులు శ్రద్ధ కనబరుస్తుంటారు. కానీ సంచార వీధిజంతువులను పట్టించుకునే వారెవరు. అవి విసర్జించే విసర్జాల వలన క్రొత్తరకం వ్యాధులు, దీర్ఘకాల వ్యాధులు ప్రజలకు వ్యాప్తి చెందే అవకాశం లేకపోలేదు. ఒక నాడు పంచాయితీ రోడ్లపై నాటిన కోనో కార్పస్ మొక్కలతో మానవులకు ఇబ్బంధులు ఉంటాయని వార్త లలో ప్రచురించినప్పటికి ఏ ఒక్కరూ స్పందించలేదు. కానీ అది నిజమని తెలిసిన తర్వాత లక్షల్లో ప్రజాధనం వృదా చేసి నాటిన, పెంచిన కోనోకార్పస్ మొక్కలను హడావిడిగా తొలగించిన సంగతి పాఠకులు గమనించారు కధా. అదే మాదిరిగా ఈ వీధికుక్కలు, కోతులు, పందులు వంటి జంతువులు వదిలే విసర్జాలతో కూడా అంతకంటే పెనప్రమాదాలు ఉన్నాయని నిపుణులైన వైద్యులు కొన్ని మాధ్యమాల ద్వారా ప్రకటనలు చేశారని అధికారులు గమనించాలని ప్రజలు కోరుతున్నారు.





# నెల్లిపాక బంజర పోస్ట్ ఆఫీస్‌లో నిధులు గోల్‌మాల్

### -30నుండి50లక్షల రూపాయలు కాజేసిన పోస్ట్‌మాస్టర్

### -లబోదిబోమంటున్న బాధితులు

*అశ్వాపురం,అక్టోబర్21,ప్రభాతవార్త.*

మండలంలోని నెల్లిపాక బంజర బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్‌మాస్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జాలోత్ వెంకటేష్ 30నుండి50లక్షల రూపాయలు ఖాతాదారుల సొమ్ము కాజేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.బాధితులు,ఖాతాదారుల కథనంమేరకు రెండుసంవత్సరాల క్రితం విధుల్లో చేరిన ఆయన ఖాతాదారులు జమచేసే సొమ్మును సారపాక సబ్ పోస్ట్ ఆఫీస్‌లో జమ చేయాల్సి వుంటుంది.ఖాతాదారులు,రికరింగ్ డిపాజిట్,ఫిక్స్‌డ్ డిపాజిట్లు చెల్లించిన సొమ్మునుసబ్ పోస్ట్ ఆఫీస్‌లో జమ చేయకుండా,నకిలీ పాసు పుస్తకాలలో స్టాంప్‌వేసి సంతకం చేసి ఇవ్వడంతో ఖాతాదారులకు అనుమానం రాలేదు.గతవారం నెల్లిపాకబంజర బ్రాంచ్ కార్యాలయంలో 6లక్షల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన ఖాతాదారుడికి 2లక్షల రూపాయలు అత్యవసరం కావడంతో పాసుపుస్తకంతో సారపాక సబ్ పోస్ట్ ఆఫీస్‌లో సంప్రదించగా,ఆ నెంబర్‌తో ఎలాంటి ఖాతా లేకపోవడంతో బాధితుడు నివ్వెరపోయాడు.తనకు జరిగిన మోసం గురించి బాధితుడు గ్రామస్తులకు తెలియజేయగా,గ్రామంలో అనేకమంది ఖాతాదారులు మోసపోయినట్లు తెలుసుకున్నారు.అదేరోజు నుండి బాధితులు పోస్ట్‌మాస్టర్ కోసం వెతుకుతుండగా అదృశ్యమయినట్లు సమాచారం.తమ సొమ్మును ఎలా రాబట్టుకోవాలో తెలియక ఖాతాదారులు లబోదిబోమంటున్నారు.



# ఓపెన్‌కాస్ట్ గనులతో ప్రభుత్వ, అటవీభూములు ధ్వంసం

### - అన్ని బొగ్గుగనుల్లో పనిచేసేది గుజరాత్ రాష్ట్ర ప్రైవేటు కంపెనీలే

### - మణుగూరు ఏరియాలో పర్యటించిన సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యురాలు, మాజీ ఎంపీ బృందాకరత్

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21 :*

సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల వలన వేలాది ఎకరాల ప్రభుత్వ, అటవీశాఖ భూములు ధ్వంసమయ్యాయని, 1991 తర్వాత ప్రైవేటీకరణ వేగం విపరీతంగా పెరిగిందని సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యురాలు, మాజీ ఎంపీ బృందాకరత్ అన్నారు. ఆమె సోమవారం మణుగూరు ఏరియాలో పర్యటించి పీకేఓసీ–2, మణుగూరు ఓసీ గనులను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మణుగూరు ఏరియా ఓపెన్‌కాస్ట్ గనుల్లో పనిచేసే ప్రైవేటు కంపెనీలన్నీ గుజరాత్ రాష్ట్రానికి చెందినవి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగరేణి ఓపెన్‌కాస్టుల్లో 50శాతం సింగరేణి, 50శాతం ప్రైవేటు కంపెనీలు ఓబీ, కోల్‌ను వెలికితీస్తున్నాయన్నారు. సింగరేణి సంస్థలో ఓపెన్‌కాస్టుల వల్ల భూములు కోల్పోయిన నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికే భూములు కోల్పోయిన ఉద్యోగాలు రాక ఎస్సీ, ఎస్టీ, వేలాది పేద ప్రజల కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. ఆదివాసీ చట్టాలను, 5వ షెడ్యూల్‌ను అమలుచేయకపోవడం వలన ఈ ప్రాంత గిరిజనులు తీవ్రంగా నష్టపోయారన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం గిరిజనులకు సరైన నష్టపరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వడం లేదన్నారు. మణుగూరు ఏరియాలోని అన్ని ఓపెన్‌కాస్టుల్లో గుజరాత్‌కు చెందిన ప్రైవేలు కంపెనీలు మాత్రమే పనిచేస్తున్నాయని, ఇతర రాష్ట్రాల నుంచి 80శాతం కార్మికులు ఓబీ కంపెనీల్లో పనిచేస్తున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పనిచేస్తున్న కార్మికులకు ఓబీ కంపెనీల యాజమాన్యాలు సరైన సౌకర్యాలు కల్పించట్లేదని, అధిక పనిగంటలు పనిచేస్తున్నారన్నారు. అనేక మంది కార్మికులు పని ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఒక్క రూమ్‌లో కూడా సరైన వెలుతురు లేదని, గాలిలేని రూమ్‌ల్లో బంధించి ఉంచుతున్నారని అన్నారు. కార్మిక చట్టాలను అమలుచేయాలని, స్థానికులకు 80శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆతర్వాత కొత్తకొండాపురం భూనిర్వాసిత గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు 3వసారి నిర్వాసితులుగా మారుతున్నామని, ఇప్పటికే 2సార్లు ఓపెన్‌కాస్ట్ గనుల వలన ఇండ్లు, పొలాలు కోల్పోయామని



సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యురాలు, మాజీ ఎంపీ బృందాకరత్ దృష్టికి తీసుకువచ్చారు. సీపీఎం పార్టీ అన్నిరకాలుగా నిర్వాసితులకు అండగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐద్వా కార్యదర్శి రమాదేవి, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు, నెలూరి నాగేశ్వరరావు, టీవీఎంవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

